వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, జనవరి 11, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## తీరం దాటిన వాయుగుండం..నేడు దక్షణ కోస్తా, రాయలసీమలో వర్షాలు

బంగాళాఖాతంలో శ్రీలంక సమీపంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం క్రమంగా బలహీనపడుతోంది. నిన్న ఇది వాయుగుండంగా మారి సాయంత్రం శ్రీలంకకు ఈశాన్యంగా ముల్లయిట్టివు సమీపంలో తీరం దాటినట్లు భారత వాతావరణ విభాగం వెల్లడించింది. ముల్లయిట్టివుకు 30 కిలోమీటర్లు, జాఫ్నాకు 70 కిలోమీటర్లు, మన్నార్‌కు 90 కిలోమీటర్లు, కరైకల్‌కు 190 కిలోమీటర్లు, చెన్నైకు 400 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న ఈ వాయుగుండం పశ్చిమ దిశగా కదులుతూ ఈ రోజు తీవ్ర అల్పపీడనంగా బలహీనపడే అవకాశముందని ఐఎండీ అంచనా వేసింది. దీని ప్రభావంతో తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అలాగే దక్షణ కోస్తా, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఈ రోజు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# నేను సోషల్ డాక్టర్!: సీఎం రేవంత్

### ప్రజల ఆరోగ్యమే తన ప్రధాన బాధ్యత అని స్పష్టం

వైద్యులు సమాజానికి దిక్సూచి లాంటి వారని వ్యాఖ్య

స్కిల్స్ అప్‌డేట్ కాకపోతే కెరీర్‌కు బ్రేక్ తప్పదని హెచ్చరిక

ఆధునిక టెక్నాలజీతో వైద్య రంగం వేగంగా మారుతోందని సూచన

గుండె జబ్బుల నివారణలో వైద్యులు భాగస్వాములు కావాలని పిలుపు

అంతర్జాతీయ స్థాయి వైద్య సదస్సు నిర్వహణపై హర్షం



హైదరాబాద్: డాక్టర్లు కేవలం వైద్య నిపుణులే కాకుండా సమాజానికి మార్గనిర్దేశకులని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాను డాక్టర్‌ను కాదని, కానీ 'సోషల్ డాక్టర్'గా ప్రజల ఆరోగ్యానికి బాధ్యత వహిస్తున్నానని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో శనివారం నిర్వహించిన ఫెలోస్ ఇండియా కాన్ఫరెన్స్‌లో భాగంగా ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి వైద్య సదస్సు నిర్వహించటం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు. భారత్‌తో పాటు ఆగ్నేయాసియా దేశాల నుంచి 500 మందికి పైగా యువ కార్డియాలజిస్టులు ఈ సదస్సుకు హాజరుకావడం అభినందనీయమన్నారు. ఇప్పటికే విజయవంతమైన వైద్యులుగా పేరు పొందినవారు కూడా తమ జ్ఞానం, నైపుణ్యాలను మరింతగా పెంచుకోవాలనే తపనతో ఇలాంటి సదస్సుల్లో పాల్గొనడం ప్రశంసనీయమని చెప్పారు. నిరంతరం నేర్చుకోవడమే అతిపెద్ద విజయ రహస్యమని, కొత్త విషయాలు తెలుసుకోవడం, నైపుణ్యాలను అప్‌డేట్ చేసుకోవడం మానేస్తే కెరీర్‌కే ముగింపు పలికినట్టేనని సీఎం హెచ్చరించారు. సాంకేతికత అతి వేగంగా మారుతున్న నేపథ్యంలో వైద్య రంగం కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక పరిజ్ఞానంతో ముడిపడుతోందన్నారు. ఈ మార్పులకు అనుగుణంగా వైద్యులు తమను తాము సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. అయితే ఎంతటి టెక్నాలజీ వచ్చినా ప్రజల నాడి పట్టుకోవడం, మానవీయ విలువలను మర్చిపోవద్దని హితవు పలికారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మా, హెల్త్‌కేర్ అనుబంధ రంగాల్లో హైదరాబాద్ ఆవిష్కరణల కేంద్రంగా వేగంగా ఎదుగుతోందని సీఎం తెలిపారు. డాక్టర్ కావాలని చాలామంది కలలు కంటారని, కానీ అందరికీ ఆ అవకాశం దక్కదని చెప్పారు. అందుకే డాక్టర్లు సమాజంలో ఒక ప్రత్యేక వర్గమని, ప్రజల ప్రాణాలు కాపాడే గొప్ప బాధ్యత మీపై ఉందని గుర్తుచేశారు. ప్రజా ఆరోగ్య సంరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం హెల్త్ పాలసీలను మెరుగుపరచడంలో వైద్యుల సహకారం కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వానికి వైద్యుల సూచనలు, సలహాలు ఎంతో అవసరమని, వాటితో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రజల ఆరోగ్యంపై తీసుకునే ప్రతి నిర్ణయంలో వైద్యుల అనుభవం, అవగాహన కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఇటీవల గుండె జబ్బులతో అకస్మాత్తుగా మరణాలు పెరుగుతున్నాయనే అంశంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. గుండె జబ్బులను

(మిగతా 2వ పేజీలో)

# ఇంకా కసి తీరకపోతే నాకు విషమిచ్చి చంపండి

తప్పుడు కథనాలతో మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన

రాజకీయాలే తప్ప వ్యాపార ఉద్దేశాలు లేవని స్పష్టం

మహిళా ఐఏఎస్‌లపై అసత్య ప్రసారాలపై తీవ్ర ఆగ్రహం

20 రోజుల్లో విచారణ పూర్తి చేసి చర్యలు తప్పవని హెచ్చరిక

ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయాలనే కుట్ర ఉందని ఆరోపణ

సినిమా టికెట్ల ధరల పెంపుపై తాను సంతకం చేయలేదని క్లారిటీ



హైదరాబాద్, జనవరి 10 : "నా కుమారుడు ప్రతీక్ మరణంతోనే నేను సగం కుంగిపోయాను. అయినా ఆ అపారమైన బాధ నుంచి బయటపడి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లో కొనసాగుతున్నాను. అంతే తప్ప నాకు వేరే ఎలాంటి ఉద్దేశాలు లేవు. నాకు రాజకీయమే తప్ప వ్యాపారాలు లేవు" అంటూ రాష్ట్ర రోడ్లు--భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియాలో తనపై ఇష్టానుసారంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇంకా మీ కసి తీరకపోతే నాకు విషం ఇచ్చి చంపండి. అంతేగానీ మానసికంగా వేధించడం ఎందుకు!? నాలాంటి వాడిని వేధించి మీరు సాధించేది ఏంటి!?" అంటూ తీవ్రస్థాయిలో ఆక్రోశించారు. తెలంగాణ కోసం మంత్రి పదవినే త్యాగం చేసిన వ్యక్తినని గుర్తు చేసిన కోమటిరెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ పేరుతో పేదలకు సాయం చేస్తున్నానని చెప్పారు. అయినా తనపై ఆధారాల్లేని కథనాలను ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్ధరాత్రి బైక్‌పై వెళ్లారని, సీఎంవోలో మహిళ తిరుగుతోందని, ఇన్‌చార్జ్ మంత్రులపై కూడా నిరాధార కథనాలు ప్రసారం చేస్తున్నారని మండిపడ్డారు. తాజాగా నల్లగొండ మంత్రిగా తనను లక్ష్యంగా చేసుకుని అసత్య ప్రచారం

(మిగతా 2వ పేజీలో)

# సంక్రాంతి బాటలో.. హైవేలు కిటకిట

సెలవులతో మొదలైన పండగ ప్రయాణాలు..


జాతీయ రహదారులపై భారీ రద్దీ


హైదరాబాద్--విజయవాడ హైవేపై వాహనాల వరుసలు, టోల్‌ప్లాజాల వద్ద జామ్‌లు

ట్రాఫిక్ సమస్యలు రాకుండా పోలీసులు, రవాణా శాఖ అప్రమత్తత

మెకానిక్‌లు, క్రేన్లు, అంబులెన్స్‌లతో రహదారుల వెంట భద్రతా ఏర్పాట్లు

రద్దీ పెరిగితే టోల్‌గేట్లు ఎత్తేస్తామని మంత్రి కోమటిరెడ్డి హామీ





## తెలంగాణను వణికిస్తున్న చలి.. దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

తెలంగాణ వ్యాప్తంగా భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో 7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు

12 జిల్లాల్లో 10 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయిన ఉష్ణోగ్రతలు

రాష్ట్రానికి మరో మూడు రోజుల పాటు చలి హెచ్చరిక జారీ




# 3 వేల కోట్ల భూమిని కాపాడిన హైడ్రా

### మక్తామహబూబ్‌పేటలో ఆక్రమణల తొలగింపు

శేరిలింగంపల్లి మండలం సర్వే నంబరు 44లో 15 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్‌పై పోలీసుల విచారణ.. సబ్‌రిజిస్ట్రార్ సస్పెన్షన్, ముఠాపై లోతైన దర్యాప్తు

ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్, బోర్డు ఏర్పాటు.. రాంపల్లిలో వాటర్ బోర్డుకు చెందిన 4 ఎకరాల భూమి రక్షణ

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మక్తామహబూబ్‌పేట సర్వే నంబరు 44 పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిపై జరిగిన అక్రమ ఆక్రమణలను హైడ్రా శనివారం తొలగించింది. ఆక్రమణల వెనుక పెద్ద ఎత్తున మోసం జరిగినట్టు స్పష్టమైంది. ఈ క్రమంలోనే హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, సర్వే నంబరు 44లో రేకులతో ప్రహరీ వేసి ఆక్రమణలో ఉంచుకున్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఆ స్థలాన్ని పూర్తిగా ఖాళీ చేయించి ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ భూమి విలువ సుమారు రూ.3 వేల కోట్ల వరకు ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈ భూమి కబ్జాకు నకిలీ రిజిస్ట్రేషన్

(మిగతా 2వ పేజీలో)

### రాజకీయాలకే పరిమితమవ్వాలి..

# వ్యక్తిగత వ్యాఖ్యలు సరికాదు

బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్ర విమర్శలు

కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్

ఉద్యోగాల అంశంపై బీఆర్ఎస్‌తో బహిరంగ చర్చకు సిద్ధమన్న కాంగ్రెస్

సర్పంచ్, ఉప ఎన్నికల ఫలితాలే ప్రజా పాలనకు నిదర్శనమన్న గౌడ్

వ్యక్తుల ప్రతిష్ఠకు భంగం కలిగించే కథనాలు శ్రేయస్కరం కాదని వ్యాఖ్య

సినిమా టికెట్ ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండాలని సూచన

హైదరాబాద్, జనవరి 10 : రాజకీయాల్లో విమర్శలు విధానాలు, పాలన వరకే పరిమితమవ్వాలని, వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం సరికాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. గాంధీభవన్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతూ, కేటీఆర్, హరీశ్‌రావుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ నేతలు అవగాహన లేకుండా, మతి భ్రమించినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అవినీతి ఆరోపణలు, పార్టీ పేరు మార్పు అంశాలపై కవిత లేవనెత్తిన ప్రశ్నలకు దమ్ముంటే కేటీఆర్, హరీశ్‌రావు సమాధానం

(మిగతా 2వ పేజీలో)





## పీఎస్ఎల్వీ సీ-62 రాకెట్ ప్రయోగానికి కౌంట్ డౌన్

నేటి మధ్యాహ్నం 12.17 గంటలకు ప్రక్రియ ప్రారంభం

సోమవారం ఉదయం 10.17 గంటలకు ప్రయోగం

# ఇంకా కసి తీరకపోతే.. నాకు విషమిచ్చి చంపండి

చేస్తున్నారని, ఇలాంటి వాటిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ తరహా కథనాలపై డీజీపీ శివధర్ రెడ్డితో మాట్లాడినట్టు మంత్రి వెల్లడించారు. ఈ ప్రచారాలను ఎవరు చేయిస్తున్నారన్న అంశంపై అన్ని కోణాల్లో విచారణ చేసి నివేదిక ఇవ్వాలని కోరినట్టు తెలిపారు. మొత్తం వ్యవహారాన్ని 20 రోజుల్లో తేల్చి న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం, సీఎం, మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై వస్తున్న అసత్య కథనాలపై శనివారం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ నాయకులపై విమర్శలు వచ్చినా తట్టుకోగలమని, కానీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై, ముఖ్యంగా మహిళా ఐఏఎస్‌లపై ఇష్టానుసారంగా కథనాలు ప్రసారం చేయడం ఎంతవరకు సమంజసమని కోమటిరెడ్డి ప్రశ్నించారు. “మహిళా ఐఏఎస్‌లు పని చేయకూడదా? వారు ఉద్యోగం చేస్తే తప్పా?” అంటూ నిలదీశారు. ఐఏఎస్, ఐపీఎస్ కావాలంటే అసాధారణమైన ప్రతిభ అవసరమని, అలా కష్టపడి వచ్చిన అధికారుల వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సరికాదని విమర్శించారు. ఇలాంటి కథనాలను వారి కుటుంబాలు ఎలా తట్టుకుంటాయని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. తనకు దేవుడిపై, ప్రజలపై అపారమైన నమ్మకం ఉందని, ఆ నమ్మకమే తనను ఆరు సార్లు ప్రజాప్రతినిధిగా గెలిపించిందన్నారు. తన ఫోన్ నంబర్ వేల మందికి అందుబాటులో ఉంటుందని, 24 గంటలూ తన పీఏ ప్రజలకు అందుబాటులో ఉంటాడని చెప్పారు. అయినా ఆ ఫోన్‌ను ఇంట్లో వాళ్లు తీసుకున్నారంటూ కథనాలు రాయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లాల్లో కలెక్టర్ల బదిలీలు మంత్రుల పరిధిలో ఉండవని, పరిపాలనా సౌలభ్యం కోసం ముఖ్యమంత్రి చూసుకుంటారని మంత్రి స్పష్టం చేశారు. అధికారుల బదిలీలపై కూడా కట్టుకథలు ప్రచారం చేయడం సరికాదన్నారు. వ్యూస్, రేటింగ్‌ల కోసం విలువలు దిగజార్చుకుంటూ కథనాలు ప్రసారం చేయొద్దని హితవు పలికారు. “నేను తప్పు చేస్తే దేవుడే నన్ను శిక్షస్తాడు. వాళ్లు తప్పు చేస్తే వాళ్లనే శిక్షస్తాడు” అని



వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయాలనే ఉద్దేశంతోనే ఈ ప్రచారం జరుగుతోందన్న అనుమానం వ్యక్తం చేశారు. విచారణ అనంతరం అవసరమైతే అసత్య కథనాలు ప్రసారం చేసిన సంస్థలపై న్యాయపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదే సందర్భంగా సినిమా టికెట్ల ధరల పెంపుపై కూడా మంత్రి స్పందించారు. టికెట్ల ధరల పెంపు ఫైళ్లను తనకు పంపొద్దని గతంలోనే సినీ పరిశ్రమ ప్రతినిధులకు చెప్పినట్టు వెల్లడించారు. ఆ ఫైళ్లపై తాను ఎలాంటి సంతకాలు చేయడం లేదని స్పష్టం చేశారు. సినీ కార్మికుల సంక్షమమే తనకు ముఖ్యమని, పేద కళాకారుల సమస్యలపైనే తాను మాట్లాడతానని చెప్పారు. పుష్ప–2 సినిమా విడుదల సమయంలో సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఆ ఘటనలో గాయపడిన బాలుడి చికిత్స కోసం ప్రతీక్ ఫౌండేషన్ నుంచి రూ.20 లక్షల సహాయం అందించినట్టు తెలిపారు.

# సంక్రాంతి బాటలో.. హైవేలు కిటకిట

**మొదలైన పండగ ప్రయాణాలు.. జాతీయ రహదారులపై భారీ రద్దీ.. హైదరాబాద్--విజయవాడ హైవేపై వాహనాల వరుసలు, టోల్‌ప్లాజాల వద్ద జామ్‌లు**

**ట్రాఫిక్ సమస్యలు రాకుండా పోలీసులు, రవాణా శాఖ అప్రమత్తత.. మెకానిక్‌లు, క్రేన్లు, అంబులెన్స్‌లతో రహదారుల వెంట భద్రతా ఏర్పాట్లు**

**ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని ప్రయాణికులకు అధికారుల సూచనలు.. రద్దీ పెరిగితే టోల్‌గేట్లు ఎత్తేస్తామని మంత్రి కోమటిరెడ్డి హామీ**

హైదరాబాద్: సంక్రాంతి పండగ వేళ పల్లెకు వెళ్లాలనే తపనతో ప్రజలు రోడ్డెక్కుతున్నారు. విద్యాసంస్థలకు సెలవులు ప్రారంభమవడంతో శనివారం నుంచే రాష్ట్రంలోని జాతీయ రహదారులపై పండగ రద్దీ మొదలైంది. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే మార్గాల్లో వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. ప్రయాణికులు కుటుంబాలతో కలిసి ఉత్సాహంగా సొంత గ్రామాల బాట పట్టడంతో హైవేలు కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్--విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం నుంచే ట్రాఫిక్ పెరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని హైవే ప్రాంతాలు పూర్తిగా వాహనాలతో నిండిపోయాయి. హైవే వెంట ఉన్న హోటళ్లు, దాబాలు ప్రయాణికులతో కళకళలాడుతున్నాయి. జంక్షన్ల వద్ద పాదచారులు రోడ్డు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. హైవేపై రద్దీ కారణంగా ట్రాఫిక్ జామ్‌లు తలెత్తకుండా 150 మంది పోలీసులను మోహరించారు. వాహనాలు చెడిపోతే వెంటనే సహాయం అందించేందుకు ఆర్టీసీ మెకానిక్‌లను సిద్ధంగా ఉంచారు. ఎక్కడైనా ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే స్పందించేందుకు క్రేన్లు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద శనివారం అర్ధరాత్రి వరకు వాహనాలు బారులు తీరాయి. వాహనాలు ఎక్కువసేపు ఆగకుండా టోల్‌ప్లాజాల వద్ద హ్యాండ్ స్కానర్లను ఏర్పాటు చేసి రాకపోకలను వేగవంతం చేశారు. పంతంగి టోల్‌ప్లాజా వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అకాంక్ష యాదవ్, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ డీఎస్పీ ప్రభాకర్‌రెడ్డి స్వయంగా ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించారు. వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఉదయం నుంచి శనివారం రాత్రి వరకు పంతంగి టోల్‌ప్లాజా మీదుగా సుమారు 1.35 లక్షల వాహనాలు రాకపోకలు సాగించినట్లు అధికారులు తెలిపారు. కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద కూడా ఇదే స్థాయిలో రద్దీ కొనసాగుతోంది. సూర్యాపేటలో జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ హైవేపై వాహనదారులకు పువ్వులు అందించి సురక్షిత ప్రయాణం, సంతోషకరమైన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పరిధిలోని టోల్‌ప్లాజాల వద్ద కూడా వాహనాల రద్దీ కొనసాగుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజా వద్ద హైదరాబాద్--భూపాలపల్లి 163వ జాతీయ రహదారిపై కూడా పండగ ప్రయాణికులతో రద్దీ పెరిగింది. రైలు ప్రయాణికులతో బాసర రైల్వేస్టేషన్ శనివారం కిటకిటలాడగా, హైదరాబాద్‌లోని ఆర్టీసీ బస్టాండ్లు కూడా ప్రయాణికులతో నిండిపోయాయి. పండగ కోసం ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే ప్రయాణికులు హైదరాబాద్--విజయవాడ రహదారిపై రద్దీ ప్రాంతాల్లో చిక్కుకుని సమయం వృథ చేసుకోకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. యాదాద్రి--భువనగిరి జిల్లా రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవాలని తెలిపారు. హైదరాబాద్ నుంచి గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వెళ్లే వాహనాలు ఓఆర్ఆర్ నుంచి వరంగల్ హైవే మీదుగా భువనగిరి చేరుకుని నార్కట్‌పల్లి మీదుగా అద్దంకి జాతీయ రహదారిని ఎంచుకుంటే ట్రాఫిక్ సమస్యలు తక్కువగా ఉంటాయని సూచించారు. కొంత దూరం పెరిగినా హైదరాబాద్--నాగార్జునసాగర్ హైవే ప్రయాణానికి అనుకూలమని, గుంటూరు, ఒంగోలు వైపు వెళ్లేవారు ఈ మార్గాన్ని ఉపయోగించాలని కోరారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండగకు హైదరాబాద్ నుంచి స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్--విజయవాడ రహదారిపై మరమ్మతులు జరుగుతున్న చోట ట్రాఫిక్ సాఫీగా సాగేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ ఏడాది సంక్రాంతికి ఈ మార్గంలో సుమారు 12 లక్షల వాహనాలు ప్రయాణించే అవకాశం ఉందన్నారు. భారీ రద్దీ లేదా ట్రాఫిక్ జామ్ ఏర్పడితే టోల్‌ప్లాజాల వద్ద టోల్‌గేట్లను వెంటనే ఎత్తి వాహనాలను పంపించాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ప్రతి 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, రోడ్డుపై వాహనాలు ఆగిపోతే వెంటనే తొలగించేందుకు క్రేన్లను సిద్ధంగా ఉంచినట్లు మంత్రి వివరించారు. ప్రయాణికులు రహదారిపై ఇబ్బందులు ఎదుర్కొంటే 1033 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో వేగంగా ఆస్పత్రికి తరలించేందుకు అవసరమైతే హెలికాప్టర్ సేవలను కూడా వినియోగించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. హైదరాబాద్ సమీపంలోని ఫ్యూచర్‌సిటీ నుంచి ఏపీలోని బందరు వరకు ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సంబంధించిన డీపీఆర్ సిద్ధమైందని, దీని నిర్మాణానికి సుమారు రూ.20 వేల కోట్లు అవసరమవుతాయని తెలిపారు. అలాగే హైదరాబాద్--విజయవాడ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించేందుకు రూ.10 వేల కోట్లతో పనులు చేపట్టనున్నట్లు, ఏపీ--తెలంగాణ మధ్య హైస్పీడ్ రైలు లైన్‌కు డీపీఆర్ కోసం టెండర్లు పిలిచినట్లు వెల్లడించారు.

# పీఎస్ఎల్వీ సీ--62 రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్

## నేటి మధ్యాహ్నం 12.17 గంటలకు ప్రక్రియ ప్రారంభం

## సోమవారం ఉదయం 10.17 గంటలకు ప్రయోగం

సూళ్లూరుపేట: సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని మొదటి ప్రయోగవేదిక నుంచి పీఎస్ఎల్వీ సీ-- 62 రాకెట్ ప్రయోగంతో 2026లో భారత్ శుభారుంభం చేస్తుంది. నాలుగు దశల రాకెట్ అనుసంధాన ప్రుక్రియ పూర్తి చేసి ఎంఎస్‌టీ నుంచి ప్రయోగవేదికకు అనుసంధానం చేశారు. దీనికి సంబంధించి శనివారం ఎంఆర్‌ఆర్ సమావేశం నిర్వుహించి ప్రుయొుగ పనులను లాంచ్ ఆథరైజేషన్ బోుర్డుుకు అప్పుగించారు. అనంతరం లాంచ్‌ఆథరైజేషన్ సమావేశం నిర్వహించి ప్రుయోగసమయాన్ని, కౌంట్‌డౌన్ సమయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఆదివారం మ్యుధ్యాహ్నం 12.17 గంటలకు కౌంట్‌డౌన్ నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. సోమవారం ఉదుయం 10.17 గంటలకు ప్రయోగం చేయనున్నట్టు ల్యాబ్ చైర్మన్ ఈఎస్ పద్మకుమార్ ప్రకటించారు. పీఎస్ుఎల్ువీ రాకెట్ సిరీస్‌లో ఈ ప్రయోగం 65వది కాుముడం విశేషం. పీఎస్ఎల్వీ--డీఎల్ అంటే రెండు స్ట్రాపాన్ బూుస్టర్లు రాకెట్ వెర్షన్‌లో ఇది ఐదో ప్రయోగం.



**పీఎస్ఎల్వీ సీ--62 రాకెట్ వివరాలు**

పీఎస్ఎల్వీ సీ--62 రాకెట్ 44.4 మీటర్ల పొడవు కలిగి ప్రయోగ సమయంలో 260.1 టన్నుల బరువు ఉంటుంది. ప్రయోగంలో నాలుగుదశలను 18.9 నిమిషాల్లో పూర్తి చేయనున్నారు. రాకెట్ మొదటి దశలో రెండు స్ట్రాపాన్ బూస్టర్లలో నింపిన 24.4 టన్నుల ఘన ఇంధనం, కోర్ అలోన్ దశలో నింపిన 139 టన్నుల ఘన ఇంధనంతో 112.06 సెకెండ్లకు పూర్తి చేయనున్నారు. రాకెట్ దూసుకెళుతున్న తరుణంలోనే 107.86 సెకెండ్లకు శాటిలైట్‌కు రక్షణ కవచంగా ఉన్న హీట్‌షీల్డ్ విడిపోతాయి. అంటే మొదటి దశ ప్రయాణ సమయంలోనే విడిపోతాయన్నమాట. అనంతరం 41.8 టన్నుల ద్రవ ఇంధనంతో 263.36 సెకెండ్ల రెండోదశ, 7.66 టన్నుల ఘన ఇంధనంతో 494.72 సెకెండ్లకు మూడో దశ, 2.5 టన్నుల ద్రవ ఇంధనంతో 984.62 సెకెండ్లకు నాలుగోదశను కటాఫ్ చేస్తారు. ఆ తర్వాత నాలుగోదశలో ద్రవ ఇంధన మోటార్‌తోనే 1074.62 సెకెండ్లకు (18.9 నిమిషాల్లో) ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టి ప్రయోగాన్ని పూర్తి చేయనున్నారు. ఈ ప్రయోగంలో 1485 కిలోల బరువు కలిగిన ఈవోఎస్--ఎన్1 ఉపగ్రహాన్ని భూమికి 600 కిలో మీటర్ల ఎత్తులోని సన్ సింక్రనస్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టనున్నారు. మరో 10 సెకెండ్ల తర్వాత 14 స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను కూడా 600 కిలోమీటర్ల ఎత్తులోనే ప్రవేశపెడతారు. అనంతరం పీఎస్--4 దశను రీస్టార్ట్ చేసి స్పెయిన్‌దేశానికి చెందిన కిడ్ అనే పేలోడ్‌ను ప్రవేశపెట్టి ఈ రెండో దశలో పసిఫిక్ మహాసముద్రంలోకి పడేలా డిజైన్ చేశారు.



## తెలంగాణను వణికిస్తున్న చలి.. దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**తెలంగాణ వ్యాప్తంగా భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు**

**ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో 7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు**

**12 జిల్లాల్లో 10 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయిన ఉష్ణోగ్రతలు**

**రాష్ట్రానికి మరో మూడు రోజుల పాటు చలి హెచ్చరిక జారీ**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు చేరడంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. రానున్న మూడు రోజుల పాటు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు నమోదైన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో అత్యల్పంగా 7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.9 డిగ్రీలుగా నమోదైంది. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తక్కువ ఎత్తులో వీస్తున్న గాలుల ప్రభావంతోనే రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని కారణంగా రాబోయే రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 11 నుంచి 15 డిగ్రీల మధ్య కొనసాగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## నేను సోషల్ డాక్టర్!: సీఎం రేవంత్

నివారించే మిషన్‌లో వైద్యులు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు సీపీఆర్ శిక్షణను స్వచ్ఛందంగా అందించేందుకు కార్డియాలజిస్టులు ముందుకొస్తే అనేక ప్రాణాలను కాపాడగలమని చెప్పారు. నివారణపై అవగాహన పెరిగితే సమాజం మొత్తానికి లాభం చేకూరుతుందని తెలిపారు. ఆరోగ్య సంరక్షణలో క్వాలిటీ ఆఫ్ కేర్‌పై అందరూ దృష్టి పెట్టాలని, వైద్య రంగంలో భారత్ ప్రపంచంలోనే ఉత్తమ స్థానంలో నిలవాలని ఆకాంక్షంచారు. ప్రతి వైద్యుడు వృత్తిపరంగా అత్యుత్తమంగా ఎదగాలన్నదే తన కోరికని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫెలోస్ ఇండియా ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ శరత్ రెడ్డి, మెడికవర్ సీఎండీ డాక్టర్ అనిల్ కృష్ణ, సీఈవో డాక్టర్ హరికృష్ణ, మాజీ సీఎస్ఐ అధ్యక్షుడు పీసీ రథ్ తదితరులు పాల్గొన్నారు.

## 3 వేల కోట్ల భూమిని కాపాడిన హైడ్రా

కీలకంగా మారినట్టు విచారణలో తేలింది. 159 సర్వే నంబరుకు సంబంధించిన పత్రాలను చూపించి, సర్వే నంబరు 44లోని భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్టు గుర్తించారు. ఈ వ్యవహారంలో పాత్ర ఉన్న రంగారెడ్డి జాయింట్ సబ్‌రిజిస్ట్రార్--2 కె. మధుసూదన్ రెడ్డిని రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ హనుమంతు ఈ నెల 6న సస్పెండ్ చేశారు. అదే విధంగా ఈ నకిలీ డాక్యుమెంట్ల వెనుక ఉన్న ముఠా వివరాలను తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. శేరిలింగంపల్లి ఏసీపీ సబ్‌రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ సంతోష్‌రెడ్డిని విచారణకు పిలిచి, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎవరి పాత్ర ఎంతవరకు ఉందన్న అంశాలపై ప్రశ్నించారు. ఈ కేసులో ఇమ్రాన్ అనే వ్యక్తిపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు. ఇక మరోవైపు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కీసర మండలం రాంపల్లి గ్రామంలోనూ హైడ్రా కీలక చర్యలు చేపట్టింది. సర్వే నంబరు 388లో వాటర్ బోర్డుకు చెందిన 4.01 ఎకరాల భూమిని స్థానికులు ఆక్రమించేందుకు ప్రయత్నించగా, వాటర్ బోర్డు హైడ్రా సహాయాన్ని కోరింది. క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా అధికారులు ఆ భూమి పూర్తిగా ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించినదేనని నిర్ధారించారు. దీంతో ఆ స్థలాన్ని ఖాళీ చేయించి ఫెన్సింగ్ వేసి, వాటర్ బోర్డుకు చెందిన భూమిగా బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు హైడ్రా చేపడుతున్న చర్యలు అక్రమార్కులకు హెచ్చరికగా మారాయని అధికారులు పేర్కొన్నారు.

### రాజకీయాలకే పరిమితమవ్వాలి..

## వ్యక్తిగత వ్యాఖ్యలు సరికాదు

చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. నిరుద్యోగుల ఉసురు తగిలే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనను ముందుకు తీసుకెళ్తోందని, దీనికి నిదర్శనమే ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ 70 శాతం పైగా స్థానాలు గెలుచుకుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 25 వేలకుపైగా మెజారిటీతో విజయం సాధించామని గుర్తుచేశారు. ఈ ఫలితాలు కాంగ్రెస్ ప్రజలకు చేస్తున్న పాలనపై ప్రజలు ఉంచిన నమ్మకానికి నిదర్శనమని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. రానున్న మునిసిపల్ ఎన్నికల్లో 90 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా వెలువడుతున్న వార్తా కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి కథనాలు సమాజానికి శ్రేయస్కరం కాదని స్పష్టం చేశారు. జిల్లాల పేర్ల మార్పు వంటి అంశాలను పక్కనపెట్టి అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని బీజేపీ నేతలకు హితవు పలికారు. సినిమా టికెట్ల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లిలోని అంకమ్మ తల్లి దేవాలయంలో హరిహర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలు, సంక్రాంతి సంబరాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను మహేశ్‌కుమార్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి. హన్మంతరావు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల నోటికాడి ముద్దను లాక్కునేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఉపాధి పథకానికి గాంధీ పేరు కొనసాగించే వరకు కాంగ్రెస్ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.



## కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ వెంకట సుబ్బారావు చేత వాయిస్ టుడే నూతన సంవత్సర క్యాలెండర్ ఘన ఆవిష్కరణ

కూకట్‌పల్లి : జనవరి 10(వాయిస్ టుడే): నూతన సంవత్సరం సందర్భంగా వాయిస్ టుడే న్యూస్ ఛానెల్, వార్తాపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను కూకట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే వెంకట సుబ్బారావు, ఎం డీఐ కొండల్ రావు శనివారం ఘనంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు వాయిస్ టుడే సంస్థకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలకు నిజాయితీతో కూడిన, బాధ్యతాయుతమైన వార్తలను అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖతో పాటు మీడియా సమన్వయంతో పనిచేయడం సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వాయిస్ టుడే రిపోర్టర్ దాదె వెంకట్, సీనియర్ పాత్రికేయులు పంతం వెంకటేష్, కుల్ల రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నూతన సంవత్సరంలో వాయిస్ టుడే మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ, వార్తా రంగంలో విశ్వసనీయతను మరింత పెంచాలని పాల్గొన్నవారు ఆకాంక్షించారు.



## నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా సంక్రాంతి పండుగను

కుత్బుల్లాపూర్, జనవరి 10(వాయిస్ టుడే): ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల సంప్రదాయ వేషధారణలో హాజరై పాఠశాల ప్రాంగణం పండుగ కళతో కళకళలాడింది. పాఠశాల ప్రాంగణమంతా విద్యార్థులు వేసిన అందమైన ముగ్గులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బోగి పండుగను ప్రతిబింబించే బోగి మంటలు, హరిదాసు వేషధారణలు, కోలాటాలు, జానపద నృత్యాలు, సంప్రదాయ ఆటలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే ప్రసంగాలు, మన సంప్రదాయాలను గుర్తు చేసే కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, పండుగల విలువలు మరింత బలపడినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాల కారస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. "సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలను పాఠశాలల్లో జరుపుకోవడం ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుందని, ఐక్యత, ఆనందం అలవడుతాయని" అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.



## మల్లన్న దేవస్థానం నూతన కమిటీ సభ్యులు నర్సారెడ్డి భూపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

కుత్బుల్లాపూర్ జనవరి 10( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 295 డివిజన్ బౌరంపేట్ మల్లన్న గుడి నూతన కమిటీ సభ్యులు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కమిటీ సభ్యులకి భూపతి రెడ్డి శుభాకాంక్షలు తెలిపి, దేవస్థాన అభివృద్ధిలో కమిటీ సభ్యులకు ఎప్పుడు అండగానే ఉంటానని తెలిపారు. దేవస్థాన నూతన కార్యవర్గం పెరుగుతున్న జనాభాని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం అభివృద్ధికి, ఆధ్యాత్మికతకు పెద్దపీట వేసి భక్తుల మన్ననను పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ పాల్పునూరి పద్మా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నాచారం సురేష్ యాదవ్, చింతా మల్లేష్ మరియు సురేందర్ రెడ్డి, యాదిరెడ్డి, బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, చింతకింద సురేష్, ఆకుల యాదయ్య, బల్వంత్ రెడ్డి, కుమ్మరి నాగభూషణం, బెమ్మిడి బుచ్చిరెడ్డి, కొమ్ము ప్రశాంత్, మిద్దెల సీతారాం రెడ్డి, కటకం వీరేష్, నవీన్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## భాగ్యరధి డిగ్రీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



కుత్బుల్లాపూర్ జనవరి10(వాయిస్ టుడే): భాగ్యరధి డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థుల్లో భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినీల కోసం రంగోలి పోటీలు, మెహందీ పోటీలు నిర్వహించగా, విద్యార్థుల కోసం సంప్రదాయ వస్త్రధారణ కార్యక్రమం మరియు కళాశాల టెర్రస్‌పై గాలిపటాల ఎగురవేత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. రంగోలి పోటీల్లో రంగుల సమ్మేళనంతో ఆకట్టుకునే డిజైన్లు రూపొందించగా, మెహందీ పోటీల్లో సృజనాత్మకతను చాటుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు భారతీయ సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించారు. గాలిపటాల ఎగురవేత కార్యక్రమం విద్యార్థుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ , ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## భారీ ర్యాలీతో జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జనవరి 10(వాయిస్ టుడే): మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు జన్మదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలతో కలిసి మైనంపల్లి హనుమంతరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎ ఆర్.సాదు యాదవ్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్ సాల్మన్ రాజ్ శ్రీశైలం యాదవ్ మహేందర్ రెడ్డి నాయకులు యువత అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.



## బండి మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా వాయిస్ టుడే నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కూకట్ పల్లి; జనవరి 10(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో వాయిస్ టుడే న్యూస్ ఛానెల్, వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మధు ప్రెసిషన్ ఇంజనీరింగ్ (భారత రక్షణ శాఖ విభాగం) అధినేత, రెయిన్‌బో విష్టాస్ మాజీ అధ్యక్షులు బండి మధుసూదన్ రెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాయిస్ టుడే స్టాఫ్ రిపోర్టర్ దాదె వెంకట్‌తో కలిసి బండి మధుసూదన్ రెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నిత్యం సత్యమైన, నిష్పక్షపాతమైన వార్తలను అందిస్తూ వాయిస్ టుడే మీడియా సంస్థ సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్నదని ఆయన ప్రశంసించారు. మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని బండి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా వాయిస్ టుడే న్యూస్ ఛానెల్ మరింత విస్తృతంగా ప్రజల విశ్వాసాన్ని పొందుతూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాయిస్ టుడే ప్రతినిధులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



కూకట్ పల్లి; జనవరి 10(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నగలు ఇటీవల అపహరణకు గురైన సంగతి తెలిసిందే ఈ విషయమై టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి శనివారం ఆలయాన్ని సందర్శించారు. చోరీ జరిగిన తీరుపై అసోసియేషన్ సభ్యులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూజారులు రమేష్ కు కు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపచేశారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రోటోకాల్ కమిటీ సభ్యులు సూరజ్ కుమార్ తివారి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సాయిబాబా చౌదరి, కుక్కల రమేష్, రాజు ముదిరాజ్, గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్, పిడికిలి గోపాల్ చౌదరి,మధు, రాజు పటేల్, కిట్టు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## నాచారం x రోడ్ శ్రీ పార్వతి రాజరాజేశ్వర ఆలయంలో HMT నగర్ డివిజన్ బిజెపి నాయకుల పూజలు పోతగాని గోపాల్ గౌడ్

నాచారం (వాయిస్ టుడే ):సోమనాథ్ ఆలయం గత వెయ్యి సంవత్సరాలుగా ముష్కరుల దాడులకు గురవ్వుతూ విధ్వంసం తర్వాత పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా సోమనాథ్ ఆలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ఉన్న మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ సూచన మేరకు మన డివిజన్లోని నాయకులు,కార్యకర్తలు నాచారం శ రోడ్ లోని శ్రీ పార్వతి రాజమహేశ్వర ఆలయంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పూజలు,భజన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సోమనాథ్ ఆలయం పై దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఈ విదంగా ముష్కరుల దాడిలో ధ్వంసం అయ్యి పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ గారి పిలుపు మేరకు బిజెపి నాయకులు శివాలయంలో పూజ కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ప్రతి హిందువు మేల్కొని హిందూ ఆలయాలు, హిందూ సమాజం పై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి,రాజి రెడ్డి,హన్మంత్ బిరాదర్, డివిజన్ ఉపాధ్యక్షుడు వెంకట్ నాయక్,యోగేశ్వర్ రెడ్డి,గంధమల్ల గోపి, రమేష్, సురేందర్, వేణు,కందారి వెంకటేష్,శుక్లాజి, పద్మ రెడ్డి,అజీజ్ భాయ్,సురేష్, క్రాంతి కుమార్,మంజులవాణి, అరుణ,పార్వతి మరియు ఇతర నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## సమస్యలపై స్పందిస్తూ ప్రజల పక్షాన నిలుస్తూ: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు..

కుత్బుల్లాపూర్ జనవరి10(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని తెలియజేశారు. పలు సంఘాల వారి నూతన సంవత్సర క్యాలెండర్లను వారు ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన బౌరంపేట్ మల్లన్న స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సభ్యులందరికీ వారు శుభాకాంక్షలు తెలియజేశారు..



## బౌరంపేట్ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం (శివాలయం)లో శివునికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ నాయకులు, గ్రామ ప్రజలు

కుత్బుల్లాపూర్ జనవరి 10 (వాయిస్ టుడే): సోమనాద్ జ్యోతిర్లింగశీ మహా పుణ్యక్షేత్రం 1000 సంవత్సరాల క్రితం అరబ్ గజినీలు కోళ్లగొట్టడం జరిగింది తదనంతరం ఆలయం పునరనిర్మించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బౌరంపేట్ లోని శ్రీ భ్రమరాంబమల్లికార్జున స్వామి దేవాలయం లో దుండిగల్ సర్కిల్ బీజేపీ ఆధ్వర్యంలో దుష్ట వినాశనం గావించి లోక కళ్యానార్థం బౌరంపేట్ భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ అభ్యులు నల్ల రామచంద్రరెడ్డి జక్కాని కైలాష్ గుప్తా , మునిగాల పాండురంగ గుప్తా , నాసి శ్రీపాల్ రెడ్డి, వై శ్రీనివాస్ రెడ్డి, మన్నె బాల్ రాజ్, బీజేపీ నాయకులు దమ్మగారి సీతారాంరెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి,కొమ్ము ప్రశాంత్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి , మిద్దెల బాల్ రెడ్డి పి విష్ణువర్ధన్ రెడ్డి,ఆకుల యాదయ్య ,మల్లన్న గుడి కమిటీ అధ్యక్షులు సభ్యులు, పలునూరి పద్మారెడ్డి చింత మల్లేష్ నాచారం సురేష్ యాదవ్ దుగుర్ నవీన్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

### - నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జనవరి 10(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ పరిధిలోని మధుర నగర్ వాసులు సి. రాజ్య లక్ష్మి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేక కుటుంబ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,00,000/- (రెండు లక్షల రూపాయలు ) సీఎంర్ఫ్ - ఎల్ ఓ సి మంజూరి పత్రాలను బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదిరెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు.



## సకల సంతోషాల పండగే సంక్రాంతి

### అనిల్ కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, జనవరి 10 (వాయిస్ టుడే): విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టను తెలియజేస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా శ్రీ చైతన్య కళాశాల ఆవరణంలో సత్యనారాయణ సేవ సమితి సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్.ఎస్.యు.ఐ నిర్వహించిన ముగ్గుల పోటీలో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులపై చదువు ఒత్తిడి లేకుండా క్రీడాలవైపు కూడా ప్రోత్సహించాలని సూచించారు. సమాజంలో విద్యా ఒక్కటే మన గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని నిలబెడుతుందని తెలిపారు. మన సాంప్రదాయాలను పాటిస్తూ సమాజంలో పెద్దల పట్ల నడుచుకోవాలని, ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచిస్తున్నట్లు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులకు మంచి పేరు తేవడం వాళ్ల మన తెలంగాణ కీర్తిని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఎన్.ఎస్.యు.ఐ విభాగం అధ్యక్షుడు చంద్ర మౌలి, సహకరించిన శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందన బహుమతితో పాటు మొదటి ఐదు ఉత్తమ ముగ్గులకు ఆర్థిక పారితోషకం అందజేశారు అనిల్ కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు సాహితి, మహేష్, పూర్వ 106 డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ సామెల్ కార్తీక్, విద్యార్థి నాయకులు లవన్, వినయ్,ఇమ్రాన్,జగదీష్, దిలీప్,ఆజాం, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా గండ్రాతి పుల్లయ్య పటేల్ నియామకం

కూకట్ పల్లి : జనవరి10(వాయిస్ టుడే): శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోగల మంజీరా వాటర్ కార్యాలయం వద్ద హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడుగా గండ్రాతి పుల్లయ్య పటేల్, ఉపాధ్యక్షుడిగా వెంకటేష్ యాదవ్, కార్యదర్శిగా కుల్ల సోమయ్య పటేల్, కోశాధికారిగా గుద్దేటి వెంకన్నపటేల్, జాయింట్ సెక్రటరీగా ప్రశాంత్ రెడ్డి, గుద్దేటి అశోక్, జనరల్ సెక్రెటరీగా తూడి జానయ్య, యాదవ్, రమేష్, సలహాదారులుగా బి నరేష్ వై ప్రభాకర్ రెడ్డి, ఆర్గనైజర్లుగా బోయిని మహిపాల్, ఉపేందర్ లు నియమకమయ్యారు. అనంతరం హైదర్ నగర్ టాటా మ్యాజిక్ యూనియన్ నూతన అధ్యక్షుడు గండ్రాతి పుల్లయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అధ్యక్షుడి పదవి బాధ్యతలు అప్పగించినందుకు మీ నమ్మకం వమ్ము చేయకుండా ఆటో యూనియన్ సభ్యులందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఆటో యూనియన్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.




## ఉద్యోగులు, పెన్షనర్లు ఐక్యంగా పోరాడాలి

### ప్రొఫెసర్ కె. కోదండరాం

సికింద్రాబాద్, జనవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉద్యోగులు, పెన్షనర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ కె. కోదండరాం అన్నారు. ఈ మేరకు శనివారం ఇంటర్మీడియట్ బోర్డు విశ్రాంత ఉద్యోగులు సంక్షేమ సంఘం 18వ సర్వసభ్య సమావేశం నాంపల్లి ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంగణంలో సంఘ అధ్యక్షులు సి. మనోహర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల జేఏసీ ప్రధాన సలహాదారు ప్రొఫెసర్ కె. కోదండరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జేఏసీ చైర్మన్ కె. లక్ష్మయ్య, కో–చైర్మన్ ఎ. పుల్లయ్య, సెక్రటరీ జనరల్ తులసి సత్యనారాయణ లు హాజరై మాట్లాడారు. ఉద్యోగులు -- పెన్షనర్లకు ఇవ్వాల్సిన 6 డి.ఎ./డి.ఆర్. వాయిదాలు వెంటనే విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న పి.ఆర్.సి.ని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెన్షనర్లకు ఆరోగ్య పథకం (జుహా) అమలు చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. మార్చి 2024 తర్వాత రిటైరైన వారందరికీ పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని కోరారు. ఇంటర్ బోర్డు విశ్రాంత ఉద్యోగుల సమస్యలు న్యాయ సమ్మతమైనవని, వాటి పరిష్కారానికి జేఏసీ నిరంతరం పోరాటం చేస్తుందని జేఏసీ నేతలు హామీ ఇచ్చారు. ఉద్యోగుల వైద్య సదుపాయాల పథకం (జుహా)ను బోర్డు ఉద్యోగులకు కూడా వర్తింపజేసేలా ఉద్యమం చేపడతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాల వల్ల పెన్షనర్లకు నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. దీనికి నిరసనగా జాతీయ స్థాయిలో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో 70, 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్యాంప్రసాద్, జనరల్ సెక్రటరీ ఎం. ప్రకాశ్ రావు, ఉద్యోగులు విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రకృతి-గ్రామీణ ఉత్పత్తుల సమాహారం' మూలం సంత'



హైద్రాబాద్ ఒవాయిస్ టుడే): గ్రామ భారతీ, సీఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం తార్నాకలోని మర్రి కృష్ణా హాల్లో నిర్వహించిన 19వ మూలం సంత విజయవంతం అయ్యింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి రైతులు, చేతి వృత్తుల వారు దాదాపు వందకు పైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. గోమాత పూజతో, సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. ఈ సంబరాలకు అతిధులుగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ప్రసిడెంట్ కప్పెర ప్రసాద్ రావు, చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ కుంభం శోభారెడ్డి, ఆకుతోట రామారావు, మర్రి కృష్ణ, మర్రి రవీందర్రెడ్డి, వసుధాదేవి, సుదర్శన్రెడ్డి, సమంతరెడ్డి, గ్రామ భారతీ ప్రాంత అధ్యక్షురాలు సూర్యకళ, ఊట్కూరి లింగం, ఏకలవ్య గ్రామీణ వికాస్ చైర్మెన్ ఏ.వి. రావు, పలస కరుణాకర్, పడాల రాజమౌళి, మూలం సంత కోఆర్డినేటర్ బొమ్మకంటి మల్లేశం, హేమ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గో సేవా విభాగం క్షేత్ర ప్రముఖ్ ఆకుతోట రామారావు మాట్లాడుతూ ప్రకృతి, గ్రామీణ చేతి వృత్తుల ఉత్పత్తుల సమాహారం మూలం సంత అని అన్నారు. రసాయన రహిత, పర్యావరణ హితంగా పండించిన వస్తువులు, వివిధ కులవృత్తులు, చేతివృత్తుల వారు తయారు చేసిన వస్తువులే ఈ మూలం సంతలో విక్రయానికి అందుబాటులో ఉంటాయన్నారు. కావునా ఈ లాంటి సంతలను ప్రజలు ఆదరించాలనీ కోరారు. అనంతరం నూతన సంవత్సరం కేలండర్ను ఆవిష్కరించారు.



## వాయిస్ టుడే నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

హైదరాబాద్: జనవరి 10(వాయిస్ టుడే): వాయిస్ టుడే న్యూస్ ఛానెల్, దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను హైదరాబాద్‌లో ఘనంగా ఆవిష్కరించారు. నగరంలోని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ వాయిస్ టుడే సంస్థకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలోని ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా, నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో వాయిస్ టుడే మీడియా పోషిస్తున్న పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. ప్రత్యేకంగా పేదలు, బలహీన వర్గాలు, అణగారిన వర్గాల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా సంస్థలకు ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిలబడే మీడియా మాత్రమే నిజమైన ప్రజా గొంతుకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. వాయిస్ టుడే సంస్థ భవిష్యత్తులో కూడా అదే విలువలతో ముందుకు సాగుతూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాయిస్ టుడే స్టాఫ్ రిపోర్టర్ దాదె వెంకట్, కోడిచర్ల అశోక్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.సంస్థ తక్కువ సమయంలోనే ప్రజలలో విశ్వసనీయత సంపాదించుకుందని పేర్కొన్నారు. నిష్పక్షపాత జర్నలిజంతో పాటు ప్రజాసేవా దృక్పథంతో వార్తా ప్రసారం చేయడం ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో వాయిస్ టుడే సంస్థ మరింత బలంగా ఎదిగి, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ నిజాయితీతో కూడిన జర్నలిజాన్ని కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.

## శివాంజనేయ దేవాలయానికి నూతన కమిటీని ఎన్నుకోవాలి

నాచారం (వాయిస్ టుడే): తార్నాక హనుమాన్నగర్ లోని శివాంజనేయ దేవాలయానికి నూతన కమిటీని ఎన్నుకోవాలనీ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టం భూపాల్రెడ్డి, ఎర్రకుంట వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మగల్ల వెంకటేశ్వర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు శనివారం వారు వేరు వేరుగా పత్రికా ప్రకటనలను విడుదల చేశారు. ప్రతి మూడేళ్లకు ఒక సారి దేవాలయం ఎన్నికలు నిర్వహించి కొత్త కమిటీని ఎన్నుకోవాల్సి ఉందన్నారు. కానీ కొందరు వ్యక్తులు గత 20 ఏళ్లుగా గుడిని తమ ఆధిపత్యంలోనే కొనసాగిస్తున్నారనీ ఆరోపిస్తున్నారు. దేవాలయం నిర్వాహణ, గడి ఆదాయం లెక్కలు ఎవరికీ తెలియడం లేదన్నారు. తార్నాక, హనుమాన్ నగర్, ఎర్రకుంట ప్రాంతాల ప్రజల ఆరాధ్య దైవం శివాంజనేయ దేవాలయం అభివృద్ధికి ఎ ప్రజలందరి భాగస్వామ్యం ఉండేలా నూతన కమిటీనీ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. దీనిపై ప్రస్తుతం దేవాలయాన్ని తమ ఆధీనంలో కొనసాగిస్తున్న వ్యక్తులు ఇంద్రసేనారెడ్డి వెంటనే స్పందించి వచ్చే 15 రోజుల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అడహక్ కమిటీనీ ఏర్పాటు చేయాలనీ సూచించారు. లేనిచో దేవాలయం వద్ద స్థానికులందరితో కలిసి ధర్నా చేస్తామనీ హెచ్చరించారు.

## సికింద్రాబాద్ పేరుతో కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోతే పోరాటమే

### సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్




హైద్రాబాద్ (వాయిస్ టుడే ) :ఎన్నో ఏళ్ల చారిత్రక నేపథ్యం, ట్విన్ సిటీస్ గా విశ్వవ్యాప్తంగా పేరున్న సికింద్రాబాద్ పేరు లేకుండా కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం తీవ్రమైన అన్యాయమని , సికింద్రాబాద్ పేరుతో కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోతే పోరాటం తప్పదని కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో మైలారగడ్డ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి పునర్విభజన పేరిట ఏకపక్షంగా సికింద్రాబాద్ పేరు లేకుండా కార్పొరేషన్లు ఏర్పాటు చేయడాని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి సికింద్రాబాద్ పేరిట కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ పేరును రూపుమాపాలనుకునే ప్రక్రియను తక్షణమే విరమించుకొని స్థానిక ప్రజల, ప్రజా సంఘాల రాజకీయాలకు పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని సికింద్రాబాద్ పేరుతో కార్పొరేషన్ ను కొనసాగించాలని కోరారు. ఈ ప్రక్రియ జరిగేంతవరకు రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు ఉద్యమించాలని, ఆ దిశగా జరిగే పోరాటంలో సిపిఐ పార్టీ ముందు వరసలో ఉంటుందని తెలియజేశారు. 18న జరిగే చలో ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలిరండి సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిస్తూ బహిరంగ సభకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొమురెల్లి బాబు, సోమయ్య, గౌస్ శ్రీహరి, రవి ,రమేష్, కుమార్, సంపత్, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న మహాధర్నా విజయవంతం చేయండి

### డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్



సికింద్రాబాద్, జనవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి): రెండు సంవత్సరాలు గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల సమస్యల పట్ల చిన్నచూపు చూస్తుందని, తక్షణమే దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని డెవలప్మెంట్ ఫర్ ది డెఫ్ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు వల్లభనేని ప్రసాద్, కాటమోని వెంకటేష్ గౌడ్ లు డిమాండ్ చేశారు. దివ్యాంగుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 21 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నామని, చలో ఇందిరాపార్క్ ధర్నాను విజయవంతం చేయాలని దివ్యంగుల కు వృద్ధులకు పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన చేత పింఛన్లు, వృద్ధులకు 4000 నుండి దివ్యాంగులకు 6000 లకు పెంచి ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలకు అవకాశం కల్పించాలని, వివిధ రకాల స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ కేటాయించి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎసే ఉద్దీన్, సయ్యద్ అహ్మద్, అజాం తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్‌లో జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా కీలక అడుగులు

### - జనసేన పార్టీ నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్ పల్లి; జనవరి 10(వాయిస్ టుడే): హైదరాబాద్ జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో అండ్ హాక్ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం కూకట్‌పల్లి ఎమ్మెల్యే పోటీ చేసిన అభ్యర్థి ప్రేమ్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను బలంగా తీసుకెళ్లే లక్ష్యంతో వీరమహిళ విభాగం, స్టూడెంట్ వింగ్, యూత్ వింగ్‌తో పాటు జీహెచ్ఎంసీ అండ్ హాక్ కమిటీల ఏర్పాటు ప్రక్రియను పార్టీ వేగవంతంగా కొనసాగిస్తోంది. ఈ క్రమంలో భాగంగా నేడు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో అండ్ హాక్ కమిటీ సభ్యులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిక్షణా కార్యక్రమంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, గ్రౌండ్ లెవల్‌లో చేయాల్సిన కార్యక్రమాలు, ప్రజలతో అనుసంధానం, రానున్న జీహెచ్ఎంసీ మరియు మున్సిపల్ ఎన్నికలకు పార్టీ ఎలా సిద్ధమవుతున్నది అనే అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తప్పకుండా పోటీ చేస్తుందని రాష్ట్ర నాయకత్వం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ కార్యక్రమం తెలంగాణ జనసైనికుల్లో నూతన ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపింది. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ రామ్ తల్లూరి, పార్టీ వైస్ ప్రెసిడెంట్ బి. మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ ఎన్. శంకర్ గౌడ్, ప్రచార కార్యదర్శి ఆర్.కె. సాగర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే పోటీ చేసిన అభ్యర్థి ప్రేమ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజలింగం, గ్రేటర్ జనరల్ సెక్రటరీ దామోదర్ రెడ్డి మరియు ఇతర రాష్ట్రాల నాయకులు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీ సిద్ధాంతాలు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని వారు సూచించారు. జనసేన పార్టీని ప్రజలకు మరింత దగ్గర చేయాలనే సంకల్పంతో ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతాయని నాయకులు తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా, స్వచ్ఛమైన రాజకీయాలే ధ్యేయంగా జనసేన పార్టీ ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని, పార్టీ లో అధికారికంగా చేరికలు జరిగాయి.

# జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రకు అవమానం

## కాంగ్రెస్ నేతల ఆగ్రహం... గాంధీ పేరు తొలగించే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలనీ డిమాండ్...



సికింద్రాబాద్, జనవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అమానుషమైన చర్య అని, ఇది బీజేపీ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా తీసుకున్న రాజకీయ నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు శనివారం సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతాఫలమండి లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దీపక్ జాన్, అదం సంతోష్ కుమార్, కోట నీలిమ లు మాట్లాడారు. మహాత్మా గాంధీ పేరు భారతదేశానికి మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా అహింస, సత్యం, శ్రమకు ప్రతీకగా నిలిచిందని అన్నారు. అలాంటి మహానీయుడి పేరును ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం తన గాంధీ వ్యతిరేక భావజాలాన్ని మరోసారి బహిర్గతం చేసిందని ఆరోపించారు. దేశంలో పేదలు, కూలీలు, గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించిన అత్యంత కీలకమైన పథకానికి గాంధీ పేరు జత చేయడం వెనుక లోతైన తత్వం ఉందని వారు గుర్తు చేశారు. శ్రమకు గౌరవం, ప్రతి కుటుంబానికి ఉపాధి హక్కు అనే భావన మహాత్మా గాంధీ ఆలోచనల నుంచే పుట్టిందని స్పష్టం చేశారు. అలాంటి పథకం నుంచి ఆయన పేరును తీసివేయడం అంటే భారత రాజ్యాంగ ఆత్మను, స్వాతంత్ర్య ఉద్యమ విలువలను తృణీకరించినట్టేనని అన్నారు.

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచే స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను వక్రీకరించడం, గాంధీ సిద్ధాంతాలను నిర్లక్ష్యం చేయడం పరిపాటిగా మారిందని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఇప్పుడు ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగించడం ద్వారా దేశ ప్రజల మనోభావాలను గాయపరిచిందని, ఇది ప్రజాస్వామ్య దేశంలో ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా కోట్లాది మంది పేద కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇది వెన్నెముకగా నిలుస్తోందని చెప్పారు. అలాంటి ప్రజాప్రయోజన పథకాన్ని రాజకీయ ద్వేషంతో మార్చడం సరికాదని, ఇది పేదల హక్కులపై దాడి చేసినట్లేనని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ పేరు తొలగించే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని బీజేపీ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ అంశంపై ఉద్యమాలు, నిరసనలు కొనసాగుతాయని, ప్రజల తరపున పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, గాంధీ ఆశయాలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సురేష్ లాల్, జగ్గు, జాంగిర్, అనిల్, చక్రధర్, కల్పన, శిల్ప చారి, సందీప్ రాజ్, షకిల్ ఖాన్, అమర్, ఇసాక్, సతీష్, శ్యామ్, జై కుమార్, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ హక్ దర్శక్ ఈ శ్రమ్ కార్డులు ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి

## హైదరాబాద్, రంగారెడ్డి కోఆర్డినేటర్ బి.రాజు యాదవ్



సికింద్రాబాద్, జనవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి): అసంఘటిత రంగ కార్మికుల భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం హక్ దర్శక్ ఈ శ్రమ్ కార్డులను జారీ చేస్తుందని 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల ఏళ్ల వయసు ఉన్న వారు ఈ కార్డులను సంఘటిత రంగ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్, రంగారెడ్డి కోఆర్డినేటర్ బి.రాజు యాదవ్ సూచించారు. ఈ మేరకు శనివారం బన్సీలాల్ పేట్ డివిజన్ పరిధిలోని భోలక్పూర్ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు జి. శ్రీరాములు అరుంధతి సేవా సంఘం కమ్యూనిటీ హాల్లో అసంఘటిత రంగ కార్మికులందరికీ ఈ శ్రమ్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున వారితో కలిసి నిర్వహించారు. దీనికి హాజరు అయిన జి. శ్రీరాములు అర్హులు అయిన సుమారు 200 మందికి ఈ శ్రమ్ కార్డుల అవగాహన కల్పించి నమోదు చేయించారు. హక్ దర్శక్ ఈ శ్రమ్ కార్డులు ఉన్న వాళ్లకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని సూచించారు. ఈ కార్డు ఉంటే ప్రధానంగా రెండు లక్షలు ప్రమాద బీమా 60 ఏళ్లు దాటిన తర్వాత పెన్షన్ వంటి ఎన్నో పథకాలకు లబ్ధి చేకూరుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో హక్ దర్శక్ హైదరాబాద్, రంగారెడ్డి కోఆర్డినేటర్ బి.రాజు యాదవ్, లీగల్ సెల్ సభ్యురాలు ఈశ్వరి బస్తీ నాయకులు బస్తి ప్రెసిడెంట్ జి.గోపాల్, జే.లక్ష్మి స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో జరగనున్న జాతీయ మోడరన్ కబడ్డీకి తెలంగాణ జట్టు సిద్ధం



## క్రీడాకారులకు యూనిఫామ్‌లు అందించిన సంగాని రజినీకాంత్ పటేల్

హైదరాబాద్ ( వాయిస్ టుడే): ఒంగోలు కేంద్రంగా జరగబోయే జాతీయ మోడరన్ కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారుల బృందానికి విశేష ప్రోత్సాహం లభించింది.సూర్యాపేటకు చెందిన సంగాని వెంచర్ ఆధ్వర్యంలో, దివంగత విద్యావేత్త శ్ సంగాని అనంత రాములు హెడ్ మాస్టర్ జ్ఞాపకార్థంగా, వారి కుమారుడు సంగాని రజినీకాంత్ తెలంగాణ జట్టు క్రీడాకారులకు కబడ్డీ యూనిఫామ్‌లను బహూకరించారు.

ఈ కార్యక్రమంలో గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ కన్వీనర్ సంగని మేనేజింగ్(ఎన్ఆర్ఐ) ముఖ్య పాత్ర పోషించారు. యువత క్రీడల వైపు ఆకర్షితులై శారీరకంగా, మానసికంగా బలంగా ఎదగాలని ఈ సందర్భంగా వక్తలు ఆకాంక్షించారు. క్రీడలకు ప్రోత్సాహం అందించడం ద్వారా రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావచ్చని వారు తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ మోడరన్ కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, తెలంగాణ జట్టు క్రీడాకారులకు యూనిఫామ్‌లు అందించిన సంగాని రజినీకాంత్ గారికి ప్రత్యేకంగా అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. తెలంగాణ జట్టు జాతీయ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రానికి గౌరవం తీసుకురావాలని ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# పత్రికారంగానికి లక్ష్మణ రావు చేసిన సేవలు మరువలేనివి...

## సంతాపసభలో పలువురు వక్తలు




సికింద్రాబాద్, జనవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి): పత్రికారంగంలో గొప్ప స్థానం సంపాదించుకుని గ్రామీణ లక్ష్మణుడిగా ముద్ర వేసుకున్న సీనియర్ పాత్రికేయుడు కీర్తి శేషులు టీకే లక్ష్మణ్ రావు మరణం పత్రికా రంగానికి, జర్నలిస్టులకు తీరని లోటని పలువురు సీనియర్ పాత్రికేయులు పేర్కొన్నారు. లక్ష్మణ్ రావు సేవలు ఎనలేనివని, ఆయన జీవివితం రాబోయే తరం జర్నలిస్టులకు ఆదర్శం అని కొనియాడారు. శనివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ లో తెలంగాణ వర్కిగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో కీర్తి శేషులు టీకే లక్ష్మణ్ రావు సంతాపసభ జరిగింది. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ సంతాపసభలో సీనియర్ సంపాదకులు సతీష్ చంద్ర, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్లు బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు తదితరులు పాల్గొని లక్ష్మణ రావు చిత్రపటానికి పూలమాల వేసీ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ చంద్ర మాట్లాడుతూ..పాత్రికేయులలో తాను, ఏబీకే ప్రసాద్, సజ్జల రామకృష్ణా రెడ్డి అత్యంత ఇష్టపడే వ్యక్తులలో లక్ష్మణ రావు ప్రధానుడని చెప్పారు. లక్ష్మణ రావు ప్రధాన పత్రికల్లో ఏ హొదాలో ఉన్నా చిన్న పెద్ద బేధం లేకుండా అందరితో స్నేహంగా ఉండేవాడని, తెలుగు బాషపట్ల పట్టు కలిగిన ప్రతిభావంతుడని అన్నారు. వృత్తిలో ఎంత ఒత్తిడి ఉన్నా ఆయనలో చిరునవ్వే కనిపించేదని,అందరినీ నవ్వించేవారని గుర్తు చేశారు. అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, తాను సాక్షి పత్రికలో లక్ష్మణ రావుతో కలిసి పనిచేస్తున్నప్పుడు ఆయనతో అనేక మంచి విషయాలను పంచుకోవడం జరిగిందని, జర్నలిస్ట్ ఫెడరేషన్ స్థాపనలో మాతో కలిసి పనిచేశారని అన్నారు. లక్ష్మణ రావు ఆత్మాభిమానం ఉన్న వ్యక్తి అని, సౌమ్యుడు, నిజాయితీపరుడని, జర్నలిస్టుల్లో అలాంటి వ్యక్తులు అరుదు అని మామిడి సోమయ్య అన్నారు. పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, లక్ష్మణ రావు సేవలను కొనియాడారు. ఈ సంతాపసభలో జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు దామెర జగదీశ్వర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాగరాజు గౌడ్, కుత్బుల్లాపూర్ కార్యదర్శి గోవింద రావు, సంజీవ్ కుమార్, హైదరాబాద్ జిల్లా నాయకులు రవికుమార్, పద్మారావు, నంబి పర్వతాలు, కరుణాకర్ రెడ్డి, బాల్ రాజ్ పటేల్ తదితరులు పాల్గొని లక్ష్మణ రావు చిత్రపటానికి నివాళులర్పించారు.

# అఖిలభారత మహాసభలకు ముస్తాబు అవుతున్న హైదరాబాద్

## గోడ రాతలను పరిశీలిస్తున్న నాయకులు




సికింద్రాబాద్, జనవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి): ఈనెల 25 నుంచి 28 వరకు హైదరాబాదులో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా మహాసభలో జయప్రదం కోసం హైదరాబాద్ నగరం ముస్తాబు అవుతుంది. విస్తృతంగా గోడ రాతలు ఫ్లెక్సీ బ్యానర్లు తో ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం వీఎస్టీ నందు గోడ రాతలను అఖిలభారత మంత్ర మహిళా సంఘం జాతీయ నాయకులు జ్యోతి, మల్లు లక్ష్మి, రాష్ట్ర నాయకులు సరళ, ఆశ లత తో పాటు ఆహ్వాన సంఘం నాయకులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, అబ్బాస్ శ్రీరామ్ నాయక్ బి ప్రసాద్ మూడ్ శోభన్ లతో పరిశీలించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భూమికోసం బుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిన తెలంగాణ గడ్డపై మొదటిసారిగా జాతీయ మహాసభలు జరుగుతున్నాయని, దేశం నలుమూలల నుండి వివిధ పోరాటాలలో కాగలదీరిన నాయకులు వెయ్యి మంది ప్రతినిధులు పైగా హాజరవుతున్నారు. భవిష్యత్తు దేశవ్యాప్త పోరాటాలకు రూపకల్పన చేస్తారు. మొదటి రోజు భారీ బహిరంగ సభ, మహిళా ర్యాలీ హైదరాబాదులో జరుగుతున్నది. ప్రత్యేక ఎగ్జిబిషన్ ను నిర్వహిస్తున్నారు. వీటి జయప్రదం కోసం ప్రత్యేక నిర్వహణ కమిటీలను నియమించింది. ప్రచార కమిటీ పబ్లిక్ మీటింగ్ నిర్వహించి వివిధ అంశాలపై సెమినార్ల నిర్వహణ, మహసభకమిటీ నిర్వహించిన కమిటీ వసతులు భోజనాల నిర్వహణ కమిటీ వాలంటీర్ల కమిటీ లు వంటివి ఏర్పడిన ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నారు. మొదటి రోజు జరిగే బహిరంగ సభకు వేలాదిమంది మహిళలు రాష్ట్రవ్యాప్తంగా తరలి రావాలని పిలుపునిచ్చారు.



# క్రైస్తవులకు అండగా ఉంటాం...

## ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

సికింద్రాబాద్, జనవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి): క్రైస్తవులకు అండగా ఉంటామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు శనివారం గోల్కొండ చౌరస్తాలోని ఎంబి బెథెల్ చర్చిలో బిఆర్ఎస్ క్రైస్తవ నాయకుడు రావులపాటి మోజస్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ నియోజకవర్గం చర్చులకు సంబంధించిన పాస్టర్లకు పాస్టర్స్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్, టిఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ లు హాజరై పాస్టర్లకు పురస్కారాలు అందజేసి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం పాస్టర్లతో కలిసి సహపంక్తి భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ చర్చిల పాస్టర్లు , క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట..

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెం.1912

## పాల్గొన్న కాజీపేట ఏడిఈ మరియు విద్యుత్ సిబ్బంది

కాజీపేట, వాయిస్ టుడే: విద్యుత్ శాఖ ప్రవేశపెట్టిన ప్రజా బాట ను విజయవంతం చేయాలన్న ఎన్పీడీసీఎల్ సిఎండి వికాస్ రెడ్డి ఆదేశాలతో విద్యుత్ శాఖ డిఈ సాంబార్ రెడ్డి పిలుపుమేరకు కాజీపేట సబ్ డివిజన్ ఏడిఈ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాజీపేటలోని 47,62 మరియు 63వ డివిజన్లలో స్థానిక కార్పొరేటర్లతో కలిసి విద్యుత్ శాఖ సిబ్బంది ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఈ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా బాటను ఉద్దేశించి ఏడిఈ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 1912 టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని ఏడిఈ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సంకు నఅబశ్రీశ్రీర్సింగ రావు,విజయ శ్రీ సయ్యద్ రజాలీ, జక్కుల రవీందర్ యాదవ్,కాజీపేట సబ్ ఇంజనీర్ హరినాథ్, ఫోర్ మెన్ అలీ,లైన్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి,లైన్ మెన్ రాము మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

తొర్రూరు, జనవరి 10 వాయిస్ టుడే : తొర్రూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ రామ్ నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం స్నేహానివాస్ అనాధాశ్రమంలో ఒక క్వింటా బియ్యం నిత్యవసర సరుకులు అలాగే మధ్యాహ్న భోజనం అందించారు.వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో దామెర శ్రీదేవి సరీష్ పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, ప్రతినిధులు విశ్వేశ్వరరావు, కృష్ణమూర్తి,రమేష్, వెంకటేశ్వర్లు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలి

### సావిత్రిబాయి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### - డాక్టర్ భూపతిరెడ్డి



నిజామాబాద్, జనవరి 10: నిజామాబాద్ జిల్లా బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉద్యోగ--ఉపాధ్యాయ పురస్కారాలు--2026 కార్యక్రమం శనివారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ--- మహిళా విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రిబాయి పూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని గుర్తుచేశారు.

0--3 ఏళ్ల చిన్నారులకు పౌష్టికాహారం, ప్రీ-ప్రైమరీ స్కూళ్ల ఏర్పాటు, యువత కోసం స్కిల్ యూనివర్సిటీ, మహిళల కోసం మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ప్రభుత్వ సంకల్పమని అన్నారు. గేమ్స్, జోన్-స్థాయి టోర్నమెంట్ల ద్వారా యువతను ఆరోగ్యవంతంగా ఉంచే చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపినా, కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని విమర్శించారు. ప్రభుత్వ స్కూళ్లు ప్రైవేటు స్కూళ్లకు పోటీగా నిలుస్తున్నాయని, పదో తరగతి ఫలితాల్లో శాతానికి శాతం ఉత్తీర్ణత రావడం గర్వకారణమని అన్నారు.

మహిళలకు వడ్డీరహిత రుణాలు, ఉపాధ్యాయ నియామకాలు, గృహ నిర్మాణ పథకాలపై ప్రభుత్వ కట్టుబాటు కొనసాగుతోందని వెల్లడించారు. కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్, నాయకులు నరాలు సుధాకర్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీఈఓ అశోక్, మాజీ జెడ్పీ చైర్మన్ విట్టల్ రావు, కాంగ్రెస్ నాయకులు అగ్గు భోజన్న, రామచంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై రవాణా భద్రతలు పాటించాలి

మిర్యాలగూడ జనవరి 10 (వాయిస్ టుడే): రోడ్లపై ద్విచక్ర వాహనదారులు ప్రయాణించేటప్పుడు భద్రత నియమాలు పాటించాలని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ లు పాల్గొని మాట్లాడారు. మొబైల్ ఫోన్ వాడుతూ వాహనం నడపకూడదని, రోడ్డు ప్రమాదాల ద్వారా అమూల్యమైన ప్రాణ నష్టం జరగకుండా ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాబోయే మహాశివరాత్రికి ఇంటికొక హెల్మెట్ చొప్పున పంపిణీ చేయనన్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో కూడా నియోజకవర్గంలో దాదాపు 22 వేల ఉచిత హెల్మెట్లు పంపిణీ చేశానన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను తప్పనిసరిగా ఉపయోగించుకుని ప్రాణాలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద వారికి ఒక్క పూటైనా ఆహారాన్ని అందిద్దాం

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

### దాతల సహకారం తో 1724 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమం

వేములవాడ, వాయిస్ టుడే న్యూస్; జనవరి 10 : రాజన్న సిరిసిల్ల జిల్లా లోని మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారం తో 1724 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం లో భాగంగా శనివారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు మరియు అన్నార్తుల కు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, నేటి అన్నదాత లుగా పుట్టినరోజు సందర్భంగా ఎల్.ఐ. సీ. డెవలప్మెంట్ ఆఫీసర్ అందాసు మహిపాల్, నవ్య గీత దంపతులు శాశ్వత దాతలు గా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు, స్నేహ లత, దంపతులు ప్రతాప స్వప్న, సంపత్, దంపతులు నగు బోతు రవీందర్, జ్యోతి, దంపతులు గణా చారి మఠం శైలజ సాంబ శివు దంపతులు, దేవరాజు, ఉమ బాలచందర్ రాజు, దంపతులు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయి చంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తుల కు ఒక్క పూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమం లో ట్రస్టు సభ్యులు మధు,మహేష్ ,పాత సంతోష్ పొలాస రాజేందర్ పాల్గొన్నారు.








# ఉత్సాహంగా పాల్గొన్న ప్రీమియర్ లీగ్

### రెండవ రోజు ప్రారంభం

### మూడు రోజులుజరగనున్న మ్యాచ్‌లు

వేములవాడ,జనవరి 10 (వాయిస్ టుడే) రాష్ట్ర వ్యాప్త పటేల్ క్రికెట్ 3వ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో ఉత్సాహంగా పాల్గొన్న క్రికెట్ టీం సభ్యులు, మున్నూరు కాపు జర్నలిస్టు పోరం రాష్ట అధ్యక్షులు పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ కొత్త లక్ష్మణ్ పటేల వేములవాడ పట్టణంలో హట్టహాసంగా రెండవ రోజు కొనసాగుతున్న క్రికెట్ లీగ్ పోటీలు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ హాజరయ్యి క్రికెట్ మ్యాచ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సామాజిక వర్గాన్ని ఒక్క తాటిపైకి చేర్చుట కోసం ప్రతి సంవత్సరం క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నాం అని తెలిపారు. మున్నూరు కాపుల ఐక్యత కోసం ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగను పురస్కరించుకొని మూడు సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 50 టీంలు నమోదు చేసుకున్నారని తెలిపారు. మున్నూరు కాపు పటేల్స్ యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గెలుపొందిన విజేతలకు మూడవ రోజున బహుమతి ప్రదానం అందిస్తున్నట్లు తెలిపారు. మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు సోదరులను ఒక్కతాటిపైకి తేవడానికి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ లు నిర్వహించడం వల్ల యువతలో చైతన్యం వస్తుందని తెలిపారు. గెలుపొందిన జట్లకు ప్రథమ,ద్వితీయ బహుమతులను పలువురు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక ప్రెసిడెంట్ పొలాస నరేందర్, పోన్నెట్టి శంకర్ జిల్లా మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి, డాక్టర్ బండారి రాజ్ కుమార్, మెడికల్ అసోసియేషన్ నాయకులు, ఇప్పాపూల అజయ్ మాజీ కౌన్సిలర్ , కొప్పుల ప్రసాద్, కొండ కనకయ్య, మారం కుమార్, మాజీ కౌన్సిలర్ మున్నూరు కాపు సత్రం డైరెక్టర్ కూరగాయల్ మల్లేశం, తడగొండ మాజీ సర్పంచ్ చందం రమేష్, సంపత్ కుమార్,మడ్లపెల్లి శ్రీనివాస్, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, రాచమల్ల సుగునాకర్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు వంగల రమేష్ పాల్గొన్నారు.






## విద్యుత్ శాఖ అధికారుల “ప్రజాబాట” కార్యక్రమం




ముదిగొండ మండలం జనవరి 10 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు శనివారం ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు విద్యుత్ ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పించారు.విద్యుత్ కనెక్షన్ల సమస్య ఉన్న చోట వాటిని పరిశీలించి పరిష్కరించారు ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ కొత్తపల్లి రామకృష్ణ మాట్లాడుతూ ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలి కోరారు ప్రజలకు నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ ను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు , ఏడిఈ జే రమ్య సర్పంచ్ సలీమా ఖాసీం,లైన్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి,జూనియర్ లైన్మెన్ భరత్,రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురం పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక నజర్

### డోజర్‌తో వీధులు శుభ్రం చేయిస్తున్న సర్పంచ్ సలీమా ఖాసీం



ముదిగొండ మండలం జనవరి 10 వాయిస్ టుడే :ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించిన సర్పంచ్ సలీమా ఖాసీం ప్రతిరోజు ఒకటి లేదా రెండు ప్రాంతాలను ఎంపిక చేసి న్యూ లక్ష్మీపురం పరిధిలోని గ్రామ పంచాయతీ కార్మికులను అక్కడే మోహఅబశ్రీశ్రీరించి అవసరమైన చోట డోజర్ ద్వారా సీసీ రోడ్లను డ్రైనేజీ కాల్వఅబశ్రీశ్రీలఅబశ్రీశ్రీను శుభ్రం చేసే ప్రక్రియ చేపట్టినఅబశ్రీశ్రీట్లు తెలిపారు. చలికాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి వీధి శుభ్రంగా ఉండేలా కార్యాచరణ సిద్ధం చేసినఅబశ్రీశ్రీట్లు వెల్లఅబశ్రీశ్రీడించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మహమ్మద్ నజీర్,కన్నోజు ఉపేంద్ర చారీ, కామిశెట్టి సతీష్, నాయకులు పాస్టర్ పెద్దపొంగు బాబు, వాల్మీకి బోయ భద్రయ్య,గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు మున్సిపాలిటీపై కాషాయజెండా ఎగురవేస్తాం

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్



తొర్రూరు, జనవరి 10 వాయిస్ టుడే : రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూరు మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురవేసి బీజేపీ సత్తా చాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫంక్షన్ హాల్ లో తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశానికి బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ సభాధ్యక్షత వహించగా బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తొర్రూరు పట్టణంలోని 16వార్డుల్లో బీజేపీ పోటీ చేస్తుందని, ఎవరితోనూ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని, రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు ఖచ్చితంగా ఒంటరిగానే పోటీ చేస్తామని, ఈమేరకు పక్కాగా ప్రణాళికలు రచిస్తున్నామని,గత పార్లమెంటు ఎన్నికల్లో తొర్రూరు పట్టణంలో సుమారు ఐదు వార్డుల్లో అధికార పార్టీ కంటే కూడా ఎక్కువ ఓట్లు సాధించామని అదే పోరాట స్ఫూర్తిని అనుసరిస్తూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు కష్టపడి పని చేసి ఆయా వార్డుల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీజేపి జనగామ జిల్లా ఇంఛార్జి కట్టా సుధాకర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీ నిర్ణయం మేరకు పార్టీ సూచనలకనుగుణంగా పనిచేయాలని ఆయన కోరారు.బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని ఏకైక మున్సిపాలిటీ తొర్రూరు అని, రాబోయే ఎన్నికల్లో తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పోటీ చేసి తొర్రూరు మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురవేస్తామని దీని కోసం తాను ప్రత్యేక దృష్టి సారించానని ఎన్నికలు పూర్తయ్యేవరకు ఇక్కడే ఉండి కార్యకర్తలకు అండగా ఉంటామని అన్ని విధాలా తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.అనంతరం నియోజకవర్గంలో సర్పంచ్,ఉప సర్పంచ్లు మరియు వార్డు సభ్యులుగా గెలిచినవారికి శాలువా కప్పి సన్మానించడం జరిగింది.ఈసమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, దేవరాయ ఎల్లయ్య, సీనియర్ జిల్లా నాయకులు శశిధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు, జిల్లా నాయకులు సుంకరనేని కోటేశ్వర్, ధరావత్ శ్రీనివాస్,కన్నెకంటి క్రిష్ణారెడ్డి, కె.పులేందర్, సిహఅబ శ్రీశ్రీచ్. సత్యనారాయణ,వివిధ మండలాల అధ్యక్షులు నూనె అనిల్,గట్టు రాంబాబు,భాస్కరా చారి,పులిగిల్ల ఉపేందర్,బస్వ భాస్కర్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు రాపాక ప్రశాంత్,కాగు నవీన్,మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్, సంతోష్, కొండా యాకన్న,భాస్కర్ నాయక్, పట్టణంలోని సీనియర్ నాయకులు, వివిధ బూత్ కమిటీల అధ్యక్షులు గడల శేఖర్,గంధం రాజు,గట్ల భరత్,విజయ్ కుమార్,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,నర్కుటి ఛలపతి రాజ్,తూర్పాటి సాయి ముకేష్,జలగం రవి, మెండీస్,శివ గణేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ప్రత్యేక చెవి, ముక్కు గొంతు వైద్య శిబిరం




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 10: సింగరేణి సంస్థ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్ డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు సిఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ సూచనల మేరకు సింగరేణి సంస్థలో లో పనిచేసే ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం లో భాగముగా వారి కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో చెవి, ముక్కు గొంతు సమస్యలు గల వారి కొరకు మా ఈఎన్‌టి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, హైద్రాబాద్ వారిచే శనివారం నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు ప్రత్యేక మెగా ఈఎన్‌టి నవజాత శిశువుల వినికిడి పరీక్షా వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.ఉష హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు.

ఈ సంధర్భముగా ఏఎంఓ ఎం.ఉష మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని సింగరేణి లో పనిచేసే ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలనే ఉద్దేశం తో ఉద్యోగులు హైద్రాబాద్ కు వెళ్ళే అవసరం లేకుండా వారి సౌలభ్యం కొరకు హైద్రాబాద్ లో గల అన్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వారిచే మన సింగరేణి ఆసుపత్రులలోనే వైద్యం అందిస్తున్నామని, అందులో భాగముగా శనివారం మా ఈఎన్‌టి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారిచే ప్రత్యేక మెగా ఈఎన్‌టి నవజాత శిశువుల వినికిడి పరీక్షా వైద్య శిబిరం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. అదే విధముగా ప్రతీ రెండవ నాలుగవ ఆదివారం నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను నిర్వహించుకుంటున్నామని, కావున ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన మొత్తం 85 మంది కి నిష్ణాతులైన మా ఈఎన్‌టి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సిబ్బంధి చే అధునాతన ఆడియోమెట్రి నియోనేటల్ స్క్రినింగ్ పరికరాలచే చెవి, ముక్కు గొంతు పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు.




## థర్ గ్యాంగ్ ముఠా సభ్యుడి అరెస్టు

**బస్సుల్లో బంగారు ఆభరణాల చోరీ**

**సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్థుడి గుర్తింపు**

**వివరాలు వెల్లడించిన ఎస్ పి శరత్ చంద్ర పవార్**

నల్గొండ జనవరి 10 (వాయిస్ టుడే): బస్సులో బంగారు అభరణాలు చోరీ చేసే థర్ గ్యాంగ్ లోని ఓ సభ్యుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఐదు రోజుల పాటు మధ్యప్రదేశ్ థర్ జిల్లాను జల్లెడపట్టి నేరస్థుడిని పట్టుకుని జిల్లాకు తీసుకొచ్చారు. నల్లగొండ డీపీవోలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ వివరాలు వెల్లడించారు. డిసెంబర్ 5వ తేదీన చిట్యాల పోలీసు స్టేషన్ పరిధిలో ఎన్ఎల్ 01 బీ2 2756 నెంబరు గల బస్సులో భారీ మొత్తంలో బంగారు ఆభరణాల చోరీ జరిగింది. ఈ కేసును సవాల్ గా తీసుకుని నల్లగొండ జిల్లాపోలీసులు రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సీసీఎబశ్రీశ్రీఎస్, ఇన్స్ పెక్టర్ ఎం.జితేందర్ రెడ్డి పర్యవేక్షణలో కేసును ఛేదించటానికి వివిధ ప్రాంతాలలో పర్యటించారు. ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, నిందితులు మధ్యప్రదేశ్ రాష్ట్రం థర్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఈ రెండు ప్రత్యేక బృందాలను మధ్యప్రదేశ్ రాష్ట్రనికి పంపారు. 15 రోజుల పాటు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పర్యాటించి నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచి ఆ రాష్ట్రంలోని మనవార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమర్బాన్ క్రాస్ రోడ్డు వద్ద షా అల్లా రఖా అనే నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా, అతడు తన సహచరులు అష్రఫ్ ఖాన్, సైఫ్ అలీ ఖాన్, జాబర్ ఖాన్, ఉమర్ ఖాన్లతో కలిసి బస్సుదోపిడీ చేసినట్లుగా ఒప్పుకున్నాడు. కొన్నేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో హైవేలపై ప్రయాణించే బస్సులను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించాడు. గతంలో కూడా ముఠా 2022, 2023 సంవత్సరం లో విజయవాడ హైవే పై ఇవే ప్రదేశాలలో హోటల్ ల వద్ద ఆగి ఉన్న బస్సు నుంచి భారీ మొత్తంలో డబ్బుల, బంగారు ఆభరణాలను దొంగలించారు. నిందితుడి నుండి రూ.85 లక్షల విలువైన 60తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. గఇట్టి ముఠా సభ్యులను గతంలో చేసిన పాతనేరాలను వెలికితీసి సమగ్ర విచారణ కై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగినది సీసీఎస్ ఇన్స్ పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి, చిట్యాల సీఐ నాగరాజు, సీసీఎస్ ఎస్ఐ శివ కుమార్, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, పుష్పగిరి, నాగరాజు, కానిస్టేబుల్స్ వెంకటేష్, సాయికుమార్ , జూనేద్, శివరాజు, మహేశ్, కమల్ కిశోర్, చిన్న బాబు, ఇతర సిబ్బందిని ఎస్.పి అభినందించి రివార్డును ప్రకటించారు.

## ఎస్టీ తండాల రహదారి అభివృద్ధికి రూ.11.30 కోట్ల మంజూరు

**రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**


**రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

**గిరిజన గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు**



వేములవాడ, వాయిస్ టుడే; జనవరి 10 : రాజన్న సిరిసిల్లజిల్లా వేములవాడ నియోజక వర్గ పరిధి లోని గిరిజన తండాలు, గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించా లనే లక్ష్యంతో ట్రైబల్ వెల్ఫేర్ నిధుల కింద రూ.11 కోట్ల 30 లక్షలను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో ఇప్పటి వరకు రహదారి సదుపాయం లేని అన్‌కనెక్టెడ్ ఎస్టీ తండాలకు బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు.ఇటీవల వేములవాడ నియోజక వర్గం లోని పలు మండలాల్లో గిరిజన తండాలకు రోడ్డు సౌకర్యా లు కల్పించాల్సిన అవసరాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఈ విషయమై గౌరవ ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి ని, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి విజ్ఞప్తి చేశారు. దీనికి ప్రభుత్వం సాను కూలం గా స్పందించి వెంటనే నిధుల ను మంజూరు చేసింది.ఇప్పపల్లి గ్రామంలో బీటీ రోడ్డు నుండి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి -- రూ.3.00 కోట్లు,భూషణ్ రావుపేట గ్రామం, కోనాపూర్ మెయిన్ రోడ్డు నుండి వాసం గుట్ట వరకు రూ.1.20 కోట్లు.భూషణ్ రావుపేట మెయిన్ రోడ్డు కచూరాల బాట నుండి చింతకుంట రాజారాం తండా వరకు -- రూ.3.60 కోట్లు.హనుమాన్ తండా నుండి భూక్యా రెడ్డి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి -- రూ.1.00 కోటి.రుద్రంగి నుండి దసరా నాయక్ తండా వరకు సీసీ అప్రోచ్ రోడ్డు మరియు హై లెవల్ వంతెన నిర్మాణానికి రూ.2.50 కోట్లు,ఇదే విధంగా గతం లో కూడా వేములవాడ నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు గాను భారీగా నిధులు మంజూర య్యాయి. రుద్రంగి మండల కేంద్రంలో కుక్కల గండి తండా బీటీ రోడ్డు నిర్మాణానికి సుమారు రూ.4.57 కోట్లు, కథలాపూర్ మండలంలో కాలికోట మెయిన్ రోడ్డు నుండి పోతారం లొంక రామన్న గుడి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.5.30 కోట్లు మంజూరు చేయడం జరిగింది.ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే గిరిజన గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పడతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నియోజకవర్గ అభివృద్ధి కి నిరంతరం సహకారం అందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్ బెటాలియన్‌లో ఘనంగా జరిగిన స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకలు



సర్దాపూర్, వాయిస్ టుడే ; రాజన్న సిరిసిల్ల జిల్లా; జనవరి 10: రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్బన్ పరిధి అయిన సర్దాపూర్ నందు గల 17వ పోలీస్ బెటాలియన్ లో అడిషనల్ డి.జి.పి సంజయ్ కుమార్ జైన్ ఐ. పి. ఎస్, ం+ట్రా బెటాలియన్స్ ఆదేశాల మేరకు 4 రోజుల పాటు జరిగిన బెటాలియన్ ఇంటర్ కంపెనీస్ అన్నుయల్ గేమ్స్ ఉ స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకలకు ఉదయం ముఖ్య అతిధి గా విచ్చేసిన ఇన్చార్జి జిల్లా కలెక్టర్ గరిమ అగ్ర వాల్ 100 మీటర్స్, తగ్ ఆఫ్ వార్ ఫైనల్స్ ప్రారంభించి గెలుపొందిన వారికి బహుమతులు అంద జేశారు. అనంతరం.17వ బెటాలి యన్ కమండెంట్ ఎం.ఐ సురేష్,అన్యువల్ స్పోర్ట్స్ మీట్ లో వివిధ ఆటలు ఆడి గెలిచిన విజేతలకు బహుమతులు అంద జేశారు.ఈ సందర్భంగా 17 వ బెటాలియన్ కమండెంట్ మట్లాడుతూ, సంవత్సరంలో 4 రోజులపాటు తోటి ఉద్యోగుల తో కలిసి ఉల్లాసంగా ఆటలు ఆడటం ఆనందాన్ని స్తుందన్నారు. పోలీసు ల్లో మానసిక ఒత్తిడి తగ్గించడం కోసం ఏటా స్పోర్ట్స్ మీట్ జరుగు తుందని తెలిపారు. దాదాపు 450 మంది ఈ స్పోర్ట్స్ మీట్లో పాల్గొన్నారు. మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు అందరు స్పోర్ట్స్ మీట్లో భాగస్వాములు అవ్వడం వల్ల ఇక్కడ పండుగ వాతావరణం లా ఉందన్నారు. డ్యూటీ లు చాలా ఎక్కువ గా ఉంటాయి. అందువల్ల సిబ్బంది ఒత్తిడికి గురవుతుంటారు. మానసికంగా, శారీరకంగా ఒత్తిడికి తగ్గించడం కోసం ప్రతి సంవత్సరం పోలీస్ స్పోర్ట్స్ మీట్ జరిపించి సిబ్బందికి బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.అన్నుయల్ గేమ్స్ ఉ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా క్రికెట్, ,జవాలెన్ త్రో, షాట్ పుట్, కబడ్డీ, తగ్ ఆఫ్ వార్ లాంగ్ జంప్, హై జంప్,5కి.మీ,రన్నింగ్, 100 మీటర్స్ రన్నింగ్,క్యారం బోర్డు, చెస్, షటిల్,వాలీ బోల్ లాంటి గేమ్స్ లలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం బెటాలియన్ సిబ్బంది కుటుంబ సభ్యులకు ఆటలు అదేవిధంగా వారి పిల్లలకు డాన్స్ మరియు గేమ్స్ నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముగింపు వేడుకలలో పాల్గొన్న బెటాలియన్ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులకు బడాఖానా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో పాల్గొని దీనిని విజయవంతం చేసినందుకు బెటాలియన్ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు రాందాసు, సురేష్ ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రమీల ,ఆర్.ఐ లు రామబ్రహ్మం, శ్రీనివాస్, కుమార స్వామి,శ్యాం రావు, అధికారులు మరియు సిబ్బంది , మినిస్ట్రీ స్టాఫ్, అవుట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వైద్య అధికారి ఆకస్మిక తనిఖీ



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 10: శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ పాల్వంచ పట్టణంలోని శ్రీ గణేష్ నర్సింగ్ హెూమ్, పద్మావతి స్కానింగ్ సెంటర్, శ్రీరక్ష హాస్పిటల్ స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. రికార్డులను పరిశీలించడం జరిగినది.చట్ట విరుద్ధంగా స్కానింగ్లు చేసిన యెడల లింగ నిర్ధారణ నిషేధ చట్టం కింద శిక్ష అర్హులు అవుతారని ఆదేశించడం జరిగినది .కాబట్టి రిఫరల్ స్లిప్పు ఉన్నవారికి స్కానింగ్లు చేయాలని సూచించడం జరిగినది. ఆసుపత్రిని లోని వార్డులను, ఆపరేషన్ థియేటర్లను రక్త పరీక్ష కేంద్రాలను కూడా సందర్శించి వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో నాగలక్ష్మి, హెచ్ ఓ భద్రు, పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



సూర్యాపేట, జనవరి 10(వాయిస్ టుడే ప్రతినిధి): ఒంగోలులో జరగబోయే మోడరన్ జాతీయ కబడ్డీ తెలంగాణా రాష్ట్ర క్రీడాకారుల టీమ్ కు శ్రీ సశీగాని అనంత రాములు హెడ్ మాస్టర్ వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ సంగాని రజినీకాంత్ సంగాని వెంచర్ సూర్యాపేట తరుపున గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ కన్వీనర్ ఎన్ ర్ ఐ క్రీడాకారులకు కబడ్డీ యూనిఫామ్ ను బుహుకారారించి నారు వారికీ జాతీయ మోడరన్ కబడ్డీ అసోసియేషన్ వారు వారికీ అభినందనలు కృతజ్ఞతలు తెలయ జేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుంభం రాంరెడ్డి వ్యవస్థాపకులు మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పటేల్ నరసింహారెడ్డి వైస్ ప్రెసిడెంట్ రాజు రామస్వామి రమేష్ నాయుడు జిల్లా అధ్యక్షులు రామసాని శ్రీనివాస్ నాయుడు మాదంశెట్టి వీరన్న రిటైర్డ్ పిడి దయాకర్ రెడ్డి డేగల రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్‌ల కదలికలపై ప్రత్యేక నిఘా: ఎస్పీ మహేష్ బి. గితే



వాయిస్ టుడే; రాజన్న సిరిసిల్ల జిల్లా; జనవరి 10 : రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా రాత్రి సమయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన పోలీసులు.ప్రజలను భయభ్రాంతుల కు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు. రాత్రి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధి లో నేర ప్రవృత్తి కలిగిన రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లు ఉన్న వారిపై పోలీస్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చి వారి ప్రస్తుత కార్యకలాపాలు కదలి కలపై అరా తీసి కౌన్సిలింగ్ నిర్వహించి భవిష్యత్తు ను దృష్టి లో ఉంచుకొని సత్ప్రవర్తన దిశ గా అడుగులు వేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,అసాంఘిక కార్య కలాపాల తో భయభ్రాంతుల కు గురి చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగిం చే వారిపై కఠిన చర్యలు తప్పని ఎస్పీ హెచ్చరించారు.రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్ ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని,ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడితే చర్యలు తప్పవని, నేరాల కు దూరం గా ఉండటంతో పాటు సత్ప్రవర్తన తో మెదులుతున్న వారిని గుర్తించి షీట్స్ ను తొలగించడం జరుగు తుందన్నారు.పోలీస్ అధికారులు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుం దన్నారు. శాంతియుత వాతావరణానికి భంగం కలిగించేలా అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని, ఏదైనా నేరానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు.

## మహిళల ప్రతిభకు వేదికైన సంక్రాంతి సంబరాలలో ఘనంగా ముగ్గుల పోటీ నిర్వహణ

**మాజీ కార్పొరేటర్ కొప్పుల లతానర్సింహ్మా రెడ్డి**

ఎల్బీనగర్ జనవరి 10 (వాయిస్ టుడే)బీ మన్సూరాబాద్ డివిజన్, శ్రీ రామ్ నగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయని సంప్రదాయం, సృజనాత్మకతకు ప్రతీకగా నిలిచిన ఆకట్టుకునే ముగ్గులను పరిశీలించి తొలి మూడు స్థానాలను ఎంపిక చేసి విజేతలైన మహిళలకు, అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మాజీ కార్పొరేటర్ కొప్పుల లతా నర్సింహ్మా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు భావితరాలకు అందేలా నేటి యువతకు మార్గదర్శకత్వం చేయాల్సిన బాధ్యత మనందరిదేనని పేర్కొన్నారు. పండుగలు మన సంస్కృతిని కాపాడే వేదికలని, మహిళల కళాత్మక ప్రతిభకు ముగ్గుల పోటీలు అద్భుతమైన అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు పోరెడ్డి కవితారెడ్డి కాలనీ అధ్యక్షులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, గంజి సత్తయ్య, సాయినాథ్, అమరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శివ ప్రసాద్, బాల మురళి, మినేష్ తో పాటు బీజేపీ మహిళా నాయకులు మంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం 11 జనవరి 2026

## వాట్సప్ గ్రూపుల్లో వచ్చే ఏపీకే ఫైల్స్‌తో జాగ్రత్త

**సిరిసిల్ల డిఎస్పి**




రాజన్న సిరిసిల్ల జిల్లా; జనవరి 10: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రస్తుతం సమాజం లో సైబర్ నేరగాళ్లు కొత్త పుంతలు తొక్కుతున్నారని ముఖ్యం గా వాట్సప్ గ్రూపుల ద్వారా పంపే ఏపీకే (ఖజాఖ) ఫైల్స్ పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి సూచిం చారు. నేరగాళ్లు ప్రభుత్వ పథకాల పేరు తోనో లేదా భారీ డిస్కౌంట్ల పేరు తోనో పిఎం కిసాన్ పేరు తోనో, ఎస్బిఐ యోనో ఆప్ తో ఆకర్షణీయమైన ఆఫర్ల ను ఎర గా వేసి డాట్ ఏపీకే (.ఖజూఎ) అని ముగిసే ఫైల్స్ ను షేర్ చేస్తారని ఆయన తెలి పారు. వినియోగదారులు తెలియక ఆ ఫైల్ ను క్లిక్ చేయగానే అది ఫోన్ లో మాల్వేర్ లా ఇన్‌స్టాల్ అవుతుందని త ద్వారా మీ ఫోన్ లోని కాంటాక్ట్స్, మెసేజ్ లు, గ్యాలరీ సమాచారం అంతా సైబర్ నేరగాళ్ల చేతి లోకి వెళ్తుందని హెచ్చరిం చారు. ముఖ్యంగా బ్యాంకింగ్ ఓటిపి (ఖూ)లను కూడా హ్యాకర్లు దొంగిలించి మీ ఖాతాల నుంచి నగదు మాయం చేసే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింక్‌లను క్లిక్ చేయవద్దని కేవలం గూగుల్ ప్లే స్టోర్ వంటి అధికారిక సంస్థల నుంచే యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా ఇలాంటి సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని డిఎస్పి నాగేంద్ర చారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మిరజాపూర్ బి హై స్కూల్ గ్రౌండ్‌లో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



ఝరాసంగం (వాయిస్ టుడే) జనవరి 10 : న్యాల్కల్ మండల కేంద్రమైన మిరజాపూర్ బి హై స్కూల్ గ్రౌండ్‌లో వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీ. శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ క్రీడాకారులతో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ, "క్రీడల్లో రాణిస్తే ఆరోగ్యం బాగుంటుంది. ఏ పోటీలోనైనా గెలుపు--ఓటములు సహజం. ధైర్యంగా, ఉత్సాహంగా ముందుకు సాగాలి" అని సూచించారు. కార్యక్రమంలో ఎంసీ జహీరాబాద్ వైస్ చైర్మన్ జీ. తిరుపతి రెడ్డి,ూజా చైర్మన్ జగన్నాథ్ రెడ్డి, సర్పంచ్ నిర్మల జగన్నాథ్ రెడ్డి, గ్రామస్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.




## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు; సంగీతం శ్రీనివాస్;**

సిరిసిల్ల, వాయిస్ టుడే; జనవరి 10: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీని వాస్ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరు బాలరాజు, బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు రాగుల జగన్, మడుపు శ్రీదేవి, 26 వ వార్డు ఇంచార్జ్ రెడ్డి మల్ల భాను, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుమండ్ల సంతోష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, వివిధ మండల కాంగ్రెస్ నాయకులు,పట్టణ కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతు పొలం బాట కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల జిల్లా; వాయిస్ టుడే; జనవరి 10: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గండి లచ్చా పేట గ్రామం లో సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ఆధ్వర్యం లో రైతు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యుత్ ప్రమాదాల నివారణ లో భాగం గా తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం లో తీసుకోవా ల్సిన చర్యల గురించి సిరిసిల్ల సెస్ చైర్మన్ తెలిపారు. సెస్ సిబ్బంది ద్వారా నే విద్యుత్ మరమ్మతులు చేయించు కోవాలని, రైతులు ఎవ్వరు ట్రాన్స్ఫార్మర్ పై కానీ పోల్స్ పై కానీ ఎవరు మరమ్మతులు చేయవద్దు. అని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ జంగిటి అంజయ్య, ఏడిఈ గోపీనాథ్, ఏఈ మధుకర్, విద్యుత్ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాజన్న భక్తులకు బిగ్ అలర్ట్..

# శాత్రాజు పల్లి మార్గంలో రాకపోకలు నిలిపివేత



వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా; వాయిస్ టుడే; జనవరి 10 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేముల వాడ – జగిత్యాల దారి మళ్లింపు: నూకల మర్రి మీదుగానే వాహనా ల ప్రయాణం.భగీరథ లీకేజీ తో భక్తుల తిప్పలు ,ప్రత్యామ్నాయ మార్గాల్లో వాహన దారుల ఇబ్బం దులు,శాత్రాజుపల్లి ప్రధాన రహదారిపై పైప్‌లైన్ మరమ్మ త్తులు.నిన్నటి నుంచే దారి మారిన ప్రయాణం.ప్రముఖ పుణ్య క్షేత్రమైన రాజన్న దర్శనార్థం వేములవాడ కు వచ్చే భక్తుల కు మరియు జగిత్యాల వైపు వెళ్లే ప్రయాణికులకు అధికారులు కీలక సూచన చేశారు. వేములవాడ మున్సిపల్ పరిధి లోని శాత్రాజు పల్లి వద్ద ప్రధాన రహదారి పై మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కావడంతో అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టారు. దీనివల్ల వేములవాడ – జగిత్యాల ప్రధాన రహదారి పై వాహనాల రాకపోక లకు అంతరాయం ఏర్పడింది. ?ముఖ్యంగా వేములవాడ నుండి జగిత్యాల మరియు కొండగట్టు వైపు వెళ్లే వాహనాలను నిన్నటి నుండి అధికారులు చెక్కపల్లి, ఎదురుగట్ల, నూకలమర్రి రహదారి గుండా మళ్లించారు. రాజన్న దర్శనం ముగించుకుని తిరిగి వెళ్లే భక్తులు శాత్రాజుపల్లి మీదుగా కాకుండా, నూకలమర్రి ప్రధాన రహదారి మీదుగా వెళ్లాలని కోరుతున్నారు. ప్రధాన రహదారిపై అకస్మాత్తుగా మరమ్మత్తులు ప్రారంభించడంతో ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు దారి తెలియక తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. దీంతో మిషన్ భగీరథ ముగ్గురు సిబ్బంది వాహనదారులకు ఎటువైపు వెళ్ళాలో సూచనలు చేస్తూ అక్కడే రాత్రి నుంచే విధులు నిర్వహిస్తున్నారు. పైప్‌లైన్ మరమ్మత్తులు పూర్తయ్యే వరకు వాహనదారులు సహకరించాలని, మళ్లించిన మార్గాల ద్వారానే ప్రయాణించి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని అధికారు లు విజ్ఞప్తి చేస్తున్నారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి రాక పోకలను పునరుద్ధరిస్తామని సంబంధిత అధికారులు వెల్లడించారు.



## వేములవాడ అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన

రాజన్న సిరిసిల్ల జిల్లా; వాయిస్ టుడే; జనవరి 10: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం అయిన శాత్రాజు పల్లి 1 వార్డు,2 వార్డు పరిధి లో 23 లక్షల తో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం కోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం శాత్రాజు పల్లి లో 1 కోటి 43 లక్షలతో నిర్మిస్తున్న 30 పడుకల ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు.పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.



## శబరిమల బయలు దేరిన అయ్యప్ప స్వాములు

ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి) : ఎల్లరెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి పొన్నంభాల సన్నీ దానం శ్రీ రామోజీ భాస్కర్ గురు స్వామి ఆధ్వర్యంలో విశ్వనాథం గురు స్వామి చేతుల మీదుగా ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్ర కు శనివారం ఉదయం బయలు దేరారు. భక్తులు అధిక సంఖ్య లో పాల్గని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో గొల్లపెల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, బొప్పాపూర్ సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, వంగల వసంత్, కొండ ఆంజనేయులు గౌడ్, మిట్టపల్లి లక్ష్మి నారాయణ, పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, గుర్రాల చంద్ర మోహన్, పందిర్ల నారాయణ, జనగామ గణేష్, నాంపల్లి, కంభోజు సతీష్, ప్రవీణ్, దుర్గ ప్రసాద్, భాను, తదితరులు ఉన్నారు.



## వాగ్దేవి స్కూల్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

హుజూర్ నగర్, జనవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్ నగర్ పట్టణంలో వాగ్దేవి హై స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు, భోగి పండ్లు పోయడం, గంగిరెద్దుల ఆటలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే చిన్నారులతో హరిదాసు వేషధారణ గావించడమే కాకుండా భోగి మంటలు,గొబ్బిలు,రంగు రంగుల ముగ్గులు, గంగిరెద్దుల ఆట, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నవి. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాల. జ్యోతి బాబు ప్రిన్సిపాల్ నిడిగొండ.గంగాధర్ లు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల కలయిక అని, భవిష్యత్ తరాల వారికి మన సంప్రదాయాలు,కట్టుబాటులు,పండుగలు గుర్తు ఉండేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సోమనాథ్ దేవాలయ స్మరణ.. వారసత్వం.. పరిరక్షణ సంకల్పంతో పూజలు

**బిజెపి కోహిర్ మండల అధ్యక్షులు వైద్యనాథ్ నాయకులు ప్రత్యేక పూజలు**



సోమనాథ్ ఆలయ చరిత్ర (సంక్షిప్తంగా): వాయిస్ టుడే ఝరాసంగం జనవరి 10: సోమనాథ్ దేవాలయం భారతదేశంలోని 12 జ్యోతిర్లింగాలలో మొదటిది. ఇది భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత, స్వాభిమానానికి ప్రతీక. ఎన్నోసార్లు విదేశీ దండయాత్రలలో ధ్వంసం చేయబడినా, ప్రతిసారి హిందూ సమాజం ఆత్మగౌరవంతో తిరిగి పునర్నిర్మించింది. సోమనాథ్ ఆలయం భారతీయుల అచంచలమైన విశ్వాసం, ధర్మరక్షణ, జాతీయ స్వాభిమానానికి నిలువెత్తు నిదర్శనం. ఈ ఆలయ పరిరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యతగా భావించాలి.

భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచంద్రరావు. పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అక్క. సూచనల ప్రకారం, బిజెపి కోహీర్ మండల అధ్యక్షులు వైద్యనాథ్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

"సోమనాథ్ స్వాభిమాన పర్వం 2026" సందర్భం.

సోమనాథ్ దేవాలయ స్మరణ, వారసత్వం, పరిరక్షణ సంకల్పంతో పూజలు.



## ఆనంద్ విద్యనికేతన్ హై స్కూల్‌లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు

బోయినపల్లి జనవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని ఆనంద్ విద్యనికేతన్ హై స్కూల్ లో శనివారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భోగి మంటలు ఏర్పాటు చేసి సంక్రాంతి పొంగలిని తయారు చేశారు. విద్యార్థులు సంక్రాంతి పండుగ సంబంధించిన వివిధ వేషధారణలతో అలరించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిళ్ళ ఆనందం మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు పండగలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెంపొందిస్తాయని అన్నారు. తల్లిదండ్రులకు, పిల్లలకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓంకార జపం పూజలో బిజెపి నాయకులు

**విలాసాగర్ శ్రీ శ్రీ శ్రీ త్రిలింగ సంగమేశ్వర ఆలయం ప్రత్యేక పూజలు**



బోయినపల్లి జనవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి): సుప్రసిద్ధ సోమనాథ్ ఆలయంపై 1025 జనవరిలో గజనీ మహమ్మద్ దాడి చేసి 2026 నాటికి వెయ్యేళ్లు కాగా.. 1951లో డా. బాబూ రాజేంద్ర ప్రసాద్‌గా చేతుల మీదుగా ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు (అమృతోత్సవం) పూర్తవుతోంది. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ జనవరి 11న సోమనాథ్ క్షేత్రంలో సహస్ర సంకల్పయాత్ర ను ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ – 2026 లో భాగంగా నేడు బోయిన్పల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలో గల అతి పురాతన త్రిలింగ సంగమేశ్వర శివాలయంలో నిర్వహించిన 'ఓంకార జపం' మరియు విశేష పూజా కార్యక్రమాల్లో బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది.

## మిత్రుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల అండ..



## రూ. 15,000 ఆర్థిక సాయం

హుజూర్ నగర్ జనవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని తిలక్ నగర్‌కు చెందిన బైరం వెంకయ్య ఇటీవల అకాల మరణం చెందడంతో, ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు చైతన్య భారతి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు (2001–04 బ్యాచ్) మరియు ఓపెన్ ఐస్ సొసైటీ ముందుకొచ్చాయి. చైతన్య భారతి పూర్వ విద్యార్థుల తరపున రూ. 15,000 అందజేశారు. ఓపెన్ ఐస్ సొసైటీ ద్వారా 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు.సొసైటీ తరపున రాబోయే రెండేళ్ల పాటు నెలకు రూ. 1,500 చొప్పున పెన్షన్ ఇస్తామని ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను ప్రకటించారు.ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించిన వెంకయ్య మరణంతో, ఆయన భార్య మరియు ఇద్దరు కుమార్తెలు (ఇంజనీరింగ్, ఇంటర్ విద్యార్థినులు) దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ప్రభుత్వ పెన్షన్ వచ్చే వరకు ఆ కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో ఈ సాయం చేసినట్లు మిత్రులు తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మోతిలాల్, స్వప్న, శ్రీను, పావని, నవీంద్ర, శంకర్, హరిత, సులువ చంద్రశేఖర్, దయాకర్, బాబురావు మరియు తిలక్ నగర్ ప్రముఖులు పాల్గొన్నారు.